RNI : APBIL/2023/86665


# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 287 ఆదివారం 24 నవంబర్ 2024 చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 287 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 24 SUNDAY NOVEMBER 2024 PAGES : 8 Rs :2-00




## ఓ అడుగు ముందే ఉన్న చంద్రబాబు: ఆయన విజన్ చాలా గొప్పది



అమరావతి:మరాఠా గడ్డపై మరోసారి భారతీయ జనతా పార్టీ పాగా వేసినట్టే. శివసేన (ఏక్‌నాథ్ షిండే)- బీజేపీ- నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (అజిత్ పవార్) సారథ్యంలోని మహాయుటికే మరోసారి ఓటర్లు జైకొట్టారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగా ఇక్కడ ఫలితాలు వెలువడు తున్నాయి.మొత్తం 288 నియోజకవర్గాలు ఉన్న మహారాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కావాల్సిన మేజిక్ ఫిగర్ 145. దీన్ని అలవోకగా అందుకుంది మహాయుటి. మధ్యాహ్నానికి ఈ కూటమి అభ్యర్థులు 51 నియోజకవర్గాల్లో ఘన విజయం సాధించారు. మరో 175 చోట్ల ఆధిక్యతలో కొనసాగుతున్నారు.ఎన్నో అంచనాలు ఉన్న మహా వికాస్ అఘాడీ పూర్తిగా నిరాశపరిచింది. ఏ మాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. ఆరు సీట్లల్లో ఆ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. 47 చోట్ల ఆధిక్యతలో కొనసాగుతున్నారు.దాదాపుగా ఏకపక్షంగా వెలువడుతున్నాయి ఇక్కడి ఫలితాలు. ఓట్ల లెక్కింపు ఆరంభమైనప్పటి నుంచీ మహాయుటి దూకుడు కొనసాగింది. కొప్రి-పచ్‌పకడీలో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, నాగ్‌పూర్ సౌత్ వెస్ట్, బారామతిల్లో ఉప ముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్ పవార్.. తమ ప్రత్యర్థులపై భారీ ఆధిక్యతలో కొనసాగుతున్నారు.శరద్ పవార్ వంటి సీనియర్ నాయకుడు సారథ్యాన్ని వహిస్తోన్న నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో ఏ మాత్రం ప్రభావాన్ని చూపలేకపో యింది. ముఖ్యమంత్రి అజిత్ పవార్‌కు చెందిన చీలిక వర్గ ఎన్సీపీకే ఓటర్లు పట్టం కడుతున్నారు. ఆ పార్టీ అభ్యర్థులనే మెజారిటీ స్థానాల్లో గెలిపిస్తోన్నారు.మహాయుటి సాధిం చిన ఈ విజయం పట్ల తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. కూటమికి శుభాకాంక్షలను తెలియజేశారు. మహారాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా తిరుగులేని విజ యాన్ని మహాయుటి దక్కించుకుందని కితాబిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని దేశ ప్రజలు బలంగా కోరుకుంటోన్నారనే విషయం మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలతో మరోసారి రుజువైందని చంద్రబాబు అన్నారు. ఆయన వ్యూహాత్మక విజన్, ప్రజలు- దేశాభి వృద్ధి పట్ల అకుంఠిత చిత్తశుద్ధితో వికసిత్ భారత్ సాధ్యపడుతుం దని పేర్కొన్నారు.

## మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమి విజయంపై ప్రధాని మోదీ స్పందన



న్యూఢిల్లీ : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి ఘనవిజయం సాధించింది. మహారాష్ట్ర అసెంబ్లీలో 288 స్థానాలు ఉండగా... మ్యాజిక్ ఫిగర్ 145. మ్యాజిక్ ఫిగర్ ను ఎప్పుడో దాటేసిన మహాయుతి కూటమి (బీజేపీ-శివసేన షిండే వర్గం, ఎన్సీపీ అజిత్ పవార్ వర్గం) 233 స్థానాల్లో విజయం ఖాయం చేసుకుంది. విపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి 50 స్థానాల్లో ముందంజ వేసింది. ఈ నేపథ్యంలో, మహాయుతి కూటమి విజయంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. అభివృద్ధి, సుపరిపాలన గెలిచాయని పేర్కొన్నారు. మహారాష్ట్ర ప్రజలు చారిత్రాత్మక విజయం అందించారని హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మహారాష్ట్ర ఓటర్లు, మహిళలు, యువతకు కృతజ్ఞతలు తెలుపు తున్నానని వెల్లడించారు.ఐక్యంగా ఉండడం వల్ల మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిం చగలమని అభిప్రాయపడ్డారు. మహారాష్ట్ర అభ్యున్నతికి మహాయుతి కూటమి కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.ఇక, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపైనా ప్రధాని స్పందిం చారు. ఝార్ఖండ్ లో అధికార జేఎంఎం కూటమి విజయం సాధించి నందుకు అభినందనలు అంటూ ట్వీట్ చేశారు. అయితే, విపక్షంగా ప్రజల సమస్యలను లేవనెత్తడంలో, రాష్ట్రం కోసం పనిచేయ డంలో ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు.

## మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు ఊహించలేదు: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు ఇలా వస్తాయని ఊహించలేదని లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. మహారాష్ట్రలో బీజేపీ కూటమి మహాయుతి 232 సీట్లు, కాంగ్రెస్ తో కూడిన ఎంవీఏ కూటమి 52 సీట్లు గెలుచుకుంది. మహారాష్ట్రలో దారుణ పరాభవంపై రాహుల్ గాంధీ స్పందించారు. మహారాష్ట్ర ఫలితాలను విశ్లేషిస్తామని పేర్కొన్నారు. ఝార్ఖండ్ ఎన్నికల ఫలితాలపైనా రాహుల్ గాంధీ స్పందించారు. ఇండియా కూటమికి ఇంతటి మెజార్టీ ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. విజయం సాధించినందుకు గాను సీఎం హేమంత్ సోరెన్, పార్టీ కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ విజయం రాజ్యాంగంతో పాటు నీరు, అటవీ, భూపరిరక్షణ విజయం అన్నారు.వయనాడ్‌లో ప్రియాంక గాంధీ గెలుపుపై రాహుల్ గాంధీ స్పందిస్తూ... తన కుటుంబం, ప్రియాంకపై వయనాడ్ ప్రజలు నమ్మకం ఉంచారని, ఇందుకు తాను గర్విస్తున్నానన్నారు. వయనాడ్ సర్వతోము ఖాభివృద్ధికి ప్రియాంక పాటు పడుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## 48 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు... బీజేపీ కూటమిదే హవా

న్యూఢిల్లీ : మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు 15 రాష్ట్రాల్లో 48 అసెంబ్లీ స్థానాలకు, 2 లోక్ సభ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగాయి. మహారాష్ట్రలో బీజేపీ ఆధ్వర్యంలోని మహాయుతి, ఝార్ఖండ్‌లో జేఎంఎం-కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. ఉప ఎన్నికలు జరిగిన 48 అసెంబ్లీ స్థానాల్లో మెజార్టీ సీట్లు ఎన్డీయే గెలుచుకుంది.అసోంలో ఐదు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగగా... ఐదింట ఎన్డీయే కూటమి విజయం సాధించింది. బీహార్‌లో నాలుగు చోట్ల ఉప ఎన్నికలు జరగగా... ఎన్డీయే కూటమే గెలుపొందింది. బీజేపీ రెండు చోట్ల, కూటమి పార్టీలైన హిందుస్థానీ అవామీ మోర్చా, జేడీయూ ఒక్కోచోట విజయం సాధిం చాయి. ఛత్తీస్‌గడ్, గుజరాత్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఒక్కోచోట ఉప ఎన్నిక జరగగా... అక్కడ కూడా బీజేపీ గెలిచింది.రాజస్థాన్‌లో ఏడు స్థానాల కు ఉప ఎన్నిక జరగగా... ఐదింట బీజేపీ, ఒకచోట కాంగ్రెస్, మరొకచోట భారత్ ఆదివాసీ పార్టీ విజయం సాధించాయి. యూపీలో తొమ్మిది స్థానాలకు ఉప ఎన్నిక జరగగా... ఆరుచోట్ల బీజేపీ, రెండు స్థానాల్లో ఎస్పీ, ఒకచోట ఆర్ఎల్డీ గెలుపొం దాయి. మధ్యప్రదేశ్‌లో రెండు స్థానాలకు ఉప ఎన్నిక జరగగా... ఒకచోట కాంగ్రెస్, ఒకచోట బీజేపీ గెలిచాయి.



**ఈ రాష్ట్రాల్లో బీజేపీయేతర పార్టీలు**

కర్ణాటకలో మూడుకు మూడు స్థానాల్లో కాంగ్రెస్, మేఘాలయలో ఒక స్థానానికి ఉప ఎన్నిక జరగగా నేషనల్ పీపుల్స్ పార్టీ, పంజాబ్‌లో నాలుగు స్థానాలకు ఎన్నికలు జరగగా మూడు చోట్ల ఆమ్ ఆద్మీ పార్టీ, ఒకచోట కాంగ్రెస్, సిక్కింలోని రెండు స్థానాల్లో సిక్కిం క్రాంతి కారీ మోర్చా, పశ్చిమ బెంగాల్‌లో ఆరు చోట్ల ఉప ఎన్నికలు జరగగా... ఆరింట తృణమూల్ కాంగ్రెస్ గెలుపొందాయి.రెండు లోక్ సభ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు జరగగా... ఒకచోట కాంగ్రెస్, మరోచోట బీజేపీ గెలిచింది. వయనాడ్ లోక్ సభ స్థానం నుంచి ప్రియాంక గాంధీ విజయం సాధించింది. నాందేడ్ నుంచి బీజేపీ అభ్యర్థి సంతకుక్ రావ్ గెలుపు ముంగిట నిలిచారు.

## పిఠాపురం ప్రజలకు శుభవార్త చెప్పిన ఏపీ ప్రభుత్వం.. ఉత్తర్వులు జారీ




అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పిఠాపు రం నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహి స్తున్నారు. గత ఎన్నికల్లో ఆయన అక్కడి నుంచి 70వేల పై చిలుకు ఓట్ల భారీ మెజారిటీతో విజయాన్ని కైవసం చేసుకున్నారు. ఆ సందర్భంగా పవన్ పిఠాపురం ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ ప్రాంతాన్ని, చుట్టుపక్కల ప్రాంతాలను అభివృ ద్ధి చేస్తానని చెప్పారు.అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్న

## జగన్ అవినీతి చరిత్ర దేశమంతా మారుమ్రోగుతుంది...... కొల్లా



రాయల్ జర్నలిజం (కాకుమాను) జగన్ అవినీతి చరిత్ర దేశమంతా మారుమ్రోగుతుందని సంగం డైరీ మాజీ చైర్మన్ కొల్లా వీరయ్య చౌదరి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అంతే కాకుండా తన తండ్రి మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ రాజశేఖర్ రెడ్డిని అడ్డుపెట్టుకొని ఎన్నో అవినీతి కార్యక్రమాలు చేపట్టారని, అదాని సంస్థ నుండి 1750 కోట్ల రూపాయలు లంచం తీసుకున్నట్లు అమెరికా సంస్థల కోర్టులో చార్జిషీటు దాఖలు అయ్యాయని ఈ విషయం ప్రపంచ నలుమూల దేశాలకు వ్యాప్తి చెందిందని, అవినీతి చరిత్ర బట్టబయలైందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ను అరెస్టు చేసి 53 రోజులు రిమాండ్లో ఉంచడంపై, ప్రపంచంలోని 80 దేశాల ఐటీ నిపుణులు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేపట్టడం ఆయన నిజాయితీకి నిదర్శనమని అన్నారు. ఐదు సంవత్సరాలు ప్రజలు నమ్మి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసినందుకు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన చరిత్ర జగన్ కి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం తెలుగుదేశం పార్టీ నాయకులు నక్కల అగస్టీన్, నల్లమోతు పూర్ణయ్య పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.

## అదే నిజమైతే- జార్ఖండ్‌లో ఎలా గెలిచారట..!

న్యూఢిల్లీ : మహారాష్ట్రలో భారతీయ జనతా పార్టీ పాగా వేసింది. కనీవినీ ఎరుగని అత్యంత భారీ మెజారిటీని సాధించింది. శివసేన (ఏక్‌నాథ్ షిండే)- బీజేపీ- నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (అజిత్ పవార్) సారథ్యంలోని మహాయుటికే మరోసారి ఓటర్లు జైకొట్టారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగా ఇక్కడ ఫలితాలు వెలువడుతున్నాయి.మొత్తం 288 నియోజకవర్గాలు ఉన్న మహారాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కావాల్సిన మేజిక్ ఫిగర్ 145. దీన్ని అలవోకగా అందుకుంది మహాయుటి. మధ్యాహ్నానికి ఈ కూటమి అభ్యర్థులు 73 నియోజకవర్గాల్లో ఘన విజయం సాధించారు. మరో 156 చోట్ల ఆధిక్యతలో కొనసాగుతున్నారు.ఎన్నో అంచనాలు ఉన్న మహా వికాస్ అఘాడీ పూర్తిగా నిరాశపరిచింది. ఏ మాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. 10 సీట్లల్లో ఆ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. 42 చోట్ల ఆధిక్యతలో కొనసాగు తున్నారు. ఏకపక్షంగా వెలువడుతున్నాయి ఇక్కడి ఫలితాలు.కొప్రి-పచ్‌పకడీలో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, నాగ్‌పూర్ సౌత్ వెస్ట్, బారామతిల్లో ఉప ముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్ పవార్.. తమ ప్రత్యర్థులపై భారీ ఆధిక్యతలో కొనసాగుతున్నారు.ఈ ఘన విజయం నేపథ్యంలో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్ పవార్ సమావేశం అయ్యారు. సుమారు రెండు గంటల పాటు ఈ భేటీ కొనసాగింది. ప్రభుత్వ ఏర్పాటు, మంత్రివర్గ కూర్పు ఎలా ఉండాలి?, కూటమిలో భాగస్వామిగా ఉంటోన్న మూడు పార్టీలకూ ఎలాంటి పోర్ట్‌ఫోలి యోలను కేటాయించాలనే విషయం చర్చకు వచ్చినట్లు చెబుతున్నారు.ఈ భేటీ ముగిసిన తరువాత ఈ ముగ్గురు నేతలూ జాయింట్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్రిక్కిరిసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మరాఠా ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. చారిత్రాత్మక తీర్పు ఇచ్చారంటూ కితాబిచ్చారు. ప్రజా సేవకు పునరం కితమౌతామని అన్నారు.ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషిన్ల వల్లే గెలిచారంటూ కాంగ్రెస్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, శివసేన యూబీటీ వర్గానికి చెందిన నాయకులు చేస్తోన్న ఆరోపణలను తిప్పి కొట్టారు. కాంగ్రెస్ ఎప్పుడు, ఎక్కడ ఓటమి పాలైనా సరే- ఈవీఎంలపై ఆడిపోసు కోవడం అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. మహారాష్ట్రలో తాము ఈవీఎంల వల్లే గెలిచి వుంటే జార్ఖండ్‌లోనూ అదే జరిగివుండేదని ఏక్‌నాథ్ షిండే అన్నారు. జార్ఖండ్‌లో ఈవీఎంల వల్లే కాంగ్రెస్ పార్టీ గెలిచిందని తాము ఆరోపణలు చేయవచ్చు కదా? అని చురకలు అంటించారు. కాంగ్రెస్ ఆరోపణలు అర్థరహితమైనవని కొట్టిపారేశారు.





## నా గెలుపు మీ విజయమే: ప్రియాంకాగాంధీ

న్యూఢిల్లీ :కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీ తన తొలి ఎన్నికల సమరంలోనే ఘన విజయాన్ని అందుకున్నారు. వయనాడ్ లోక్ సభ ఉపఎన్నికలో 4,08,036 ఓట్ల మెజార్టీతో ఆమె అద్భుత విజయాన్ని సాధించారు. తన విజయంపై ప్రియాంక స్పందిస్తూ... వయనాడ్ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. మీరు నాపై ఉంచిన నమ్మకానికి ఎంతో సంతోషిస్తున్నానని చెప్పారు. ఈ విజయం మీదేనని అన్నారు. పార్లమెంట్ లో మీ గొంతుకనవుతానని... వయనాడ్ గళం వినిపించేందుకు ఎదురుచూస్తున్నానని చెప్పారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా స్పందించారు. మరోవైపు సోమవారం నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. దీంతో, సోమవారమే ఎంపీగా ప్రియాంకాగాంధీ ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉంది. తన సోదరుడు రాహుల్ గాంధీతో కలిసి లోక్ సభలోకి ప్రవేశించి... ఎంపీగా ఆమె ప్రమాణస్వీకారం చేయనున్నట్టు సమాచారం. గాంధీ కుటుంబానికి చెందిన ముగ్గురు సభ్యులు పార్లమెంట్ ఉభయ సభల్లో ఉండటం గమనార్హం. ఇప్పటికే రాహుల్ గాంధీ లోక్ సభలో, సోనియాగాంధీ రాజ్యసభలో సభ్యులుగా ఉన్నారు. ఇప్పుడు ప్రియాంక లోక్ సభలోకి అడుగుపెట్టబోతున్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## నేరస్థుడు నెతన్యాహూ!

ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూ మీద ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు%-%ఐసీసీ అరెస్టువారెంట్ జారీ చేసింది. ఆయనతోపాటు మాజీ రక్షణమంత్రి యోవ్ గల్లాంట్ మీద కూడా గాజాలో...

నేరస్థుడు నెతన్యాహూ!

ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూ మీద ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు%-%ఐసీసీ అరెస్టువారెంట్ జారీ చేసింది. ఆయనతోపాటు మాజీ రక్షణమంత్రి యోవ్ గల్లాంట్ మీద కూడా గాజాలో యుద్ధనేరాలకు, మానవహననానికీ పాల్పడినందుకు, మానవత్వానికి వ్యతిరేకంగా వ్యవహరించినందుకు ఐసీసీ అరెస్టువారెంట్లు జారీ చేసింది. ఐసీసీ అరెస్టువారెంట్ల ప్రభావమెట్టిది, వీరిద్దరూ అరెస్టవుతారా, చేయగలవారెవ్వరు ఇత్యాది ప్రశ్నలను అటుంచితే, ఈ తీర్పు నెతన్యాహూకు నైతికంగా ఎదురుదెబ్బ. ఆయనకు నష్టం ఉన్నా లేకున్నా ఈ తీర్పు తరువాత ప్రపంచదేశాలు ఇజ్రాయెల్ తరఫున ఏకపక్షంగా, నిస్సిగ్గుగా నిలవకుండా కాస్తంతైనా వెనుకంజవేస్తాయని ఆశ.గాజాలో హత్యలు, హింస ఇత్యాది అమానుష చర్యలతో పాటు, ఆకలిచావులకు వీరిద్దరు కారకులని ఐసీసీ ఆరోపించింది. అన్నం, నీళ్ళు, మందులు అందనివ్వకుండా చేసి, మానవ మనుగడనే ప్రశ్నార్థం చేసి, సంక్షోభం తీవ్రస్థాయికి చేర్చారని వ్యాఖ్యానించింది. పౌరులను, ప్రధానంగా చిన్నారులను లక్ష్యంగా చేసుకున్నారని నిర్థారించడానికి నిర్దిష్టమైన ఆధారాలున్నందున అరెస్టు వారెంట్లు జారీ చేస్తున్నట్టు న్యాయస్థానం ప్రకటించింది. ఇవన్నీ తప్పుడు మాటలనీ, తిరస్కరిస్తున్నామని, ఆత్మరక్షణ కూడా పాపమైపోతే ఎలా అనీ ఇజ్రాయెల్ చాలా విమర్శలు చేసింది. దేశరక్షణలో ఏమాత్రం రాజీపడననీ, ఏ శక్తీతనను అడ్డుకోలేదనీ, ఇటువంటి కుట్రలు ఎన్నిచేసినా యుద్ధం ఆపేదిలేదని నెతన్యాహూ గొప్పలకు పోయారు. మానవాళి రక్షణకు కృషిచేయాల్సిన న్యాయస్థానం శత్రువుగా మారిందన్నారు.నెతన్యాహూ, గల్లాంట్‌లతో పాటు ముగ్గురు కీలకమైన హమాస్‌నేతలపై కూడా అరెస్టువారెంట్లు జారీచేసిన విషయం తెలిసిందే. ఐసీసీ తీర్పు నెతన్యాహూ కంటే జోబైడెన్‌కు ఎక్కువ ఆశ్చర్యాన్ని, ఆగ్రహాన్ని కలిగించింది. ఒక నిరపరాధితో పోలీసులు బలవంతంగా నేరాన్ని ఒప్పించి నేరగాడుగా చిత్రీకరించినంత బాధ అమెరికాకు కలిగింది. నిజానికి, రోమ్ ఒప్పందంమీద సంతకాలు చేసిన 124 దేశాల్లో ఎక్కడ అడుగుపెట్టినా ఈ తీర్పుకు లోబడి సదరు దేశం నెతన్యాహూను అరెస్టుచేయాల్సి ఉంది. అమెరికా ఈ ఒప్పందంలో లేదన్నది వేరే విషయం. మరి, బ్రిటన్ అందుకు సిద్ధమేనా? అన్న ప్రశ్నకు ఆ దేశ హోంమంత్రి సమాధానం ఇవ్వనన్నారు. బ్రిటన్‌లో ప్రభుత్వం మారిన తరువాత, కొన్ని రకాల ఆయుధాల సరఫరాలు, వినియోగంమీద ఏవో పరిమితులు విధిస్తున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికా మాదిరిగా అప్పుడప్పుడు ఆగ్రహిస్తున్నట్టు, అలుగుతున్నట్టు కనబడటం వినా, ఇజ్రాయెల్‌కు ఆయుధాలు అమ్ముకుంటున్న పశ్చిమ దేశాలేవీ ఎన్ని ఉద్యమాలు జరిగినా, ప్రపంచవ్యాప్తంగా ఎంతటి వ్యతిరేకత చవిచూస్తున్నా ఆయుధ సరఫరాలను ఆపిందే లేదు. ఈ ఏడాది మే నెలలో ఐసీసీ చీఫ్ ప్రాసిక్యూటర్ కరీంఖాన్ ఇజ్రాయెల్‌మీద ఈ ఆరోపణలను సూచించడం, అదేనెలలో ఐసీజే తీవ్రంగా ఇజ్రాయెల్ రఫా ప్రవేశాన్ని వ్యతిరేకించడం, గాజాలోని వివిధ ఆస్పత్రులను ఇజ్రాయెల్ బలగాలు కుప్పకూల్చి, సజీవంగా ఉన్న రోగులను నిలువునా పాతిపెట్టినటువంటి అనేక నేరాలూ ఘోరాలు సైతం ఈ దేశాల మనసు మార్చలేకపోయాయి.హమాస్ మీద యుద్ధం చేస్తున్నానని నెతన్యాహూ చెప్పుకోవచ్చును కానీ, గాజాలో ఆయన చేస్తున్నది సామాన్యులను ఊచకోతకోయడమని ఈ తీర్పు మరోమారు స్పష్టంచేస్తోంది. అన్నం నీళ్ళు మందులు లేకుండా చేయడం వంటి వ్యాఖ్యలు ఇజ్రాయెల్ నాయకుల నోటినుంచి ఈ ప్రపంచం విన్నది. ఆ లీతిన పాలస్తీనియన్లను చంపేయాలన్న కసి వారి మాటల్లోనూ, చేతల్లోనూ విస్పష్టంగా కనిపిస్తూనే ఉంది. ఇక విద్యాలయాలు, వైద్యాలయాలు సహా ప్రతీ చోటా హమాస్ ఉగ్రవాదులు ఉన్నారన్న వాదనతో వాటిని నేలమట్టం చేయడం, మారణాయుధాలు ప్రయోగించి వందలాదిమంది అమాయకులను హత్యచేయడం నిర్లజ్జగా సాగుతూనే వచ్చింది. నెతన్యాహూ పాల్పడుతున్న ఈ యుద్ధనేరాల్లో ఆయనకు ఆయుధాలు అమ్మిన దేశాలు కూడా భాగస్వాములే. ఆ పాపంలో వాటి వాటాయే అధికం. మారణాయుధాల సరఫరా సాగుతున్నంతకాలం ఏ యుద్ధమూ ఆగదు. నెతన్యాహూను ఎవరు అరెస్టు చేస్తారు, చేయగలరు అన్న ప్రశ్నలకంటే, ఐసీసీ ఆదేశాల్లో ఉన్న సారాంశానికి అనుగుణంగా ఆయాదేశాలు ఆయుధాల సరఫరాన్ని నిలుపుదల చేయడం ముఖ్యం. మానవాళిమీద అఘాయిత్యాలకు పాల్పడుతున్న నేరస్థులకు ఆయుధాలు అందించి, ఆ పాపంలో పాలుపంచుకోవడం ఆగిపోవాలి.

## మహారాష్ట్రలో బిజెపి కూటమి తిరుగులేని విజయం బాలరాజు శివరాజు

రాయల్ జర్నలిజం రాజంపేట నవంబర్ 23: ఒంటిమిట్టలో బిజెపి సంబరాలు కార్యాలయంలో నేడు మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో288 స్థానాలకు గాను 220 స్థానాలు బిజెపి ఓటమి విజయం సాధించి తిరుగులేని ఆధిత్యంతో ప్రజలే ఇచ్చిన తీర్పును ఘన విజయాన్ని పురస్కరించుకొని స్థానిక కార్యకర్తలతో స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేయడం జరిగినది ఈ సందర్భంగా ఒంటిమిట్ట బిజెపి మండల శాఖ అధ్యక్షుడు బాలరాజు శివరాజ్ మాట్లాడుతూ మహారాష్ట్రలో అఖండ మెజారిటీతో గెలిచిన మహారాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పాటూరు గంగిరెడ్డి.భాను ప్రకాష్ రాజు. శ్రీ ప్రతాప్ రెడ్డి మహమ్మద్ షబ్బీర్ అలీ.హిమగిరినాథ్ రామ



య్యబోడెయ్య.జోహార్‌సింగ్ కార్యకర్తలు పాల్గొన్నారు

## రేపు పుంగనూరు నియోజక వర్గంలో జనసేనా శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : జనసేన నాయకులు వేణుగోపాల్ రెడ్డి



రామసముద్రం.నవంబర్ 23 రాయల్ జర్నలిజం.ఇటీవలే పవన్ కళ్యాణ్ గారి సమక్షంలో జనసేనా పార్టీ లో వేణు గోపాల్ రెడ్డి చేరిన సందర్భంగా 25-11-2024 అనగా సోమవారం" జనసేనా శంఖారావం" యాత్ర బాలాజీ థియేటర్ దగ్గర ఉదయం 10 గంటల నుండి 1గంటల వరకు ఎన్టీఆర్ సర్కెల్ వరకు జరుగును,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా జనసేనా పార్టీ అధ్యక్షులు పసుపులేటి హరి ప్రసాద్,పుంగనూరు నియోజక వర్గ నాయకులు శ్రీ డా యన్ వేణు గోపాల్ రెడ్డి, తిరుపతి ఇన్చార్జి కిరణ్ రాయల్ గారు, సివిల్ సప్లైస్ డైరెక్టర్ శివ దత్,ఆపీసీసీ డైరెక్టర్ మైఫోర్స్ మహేష్ హాజరవుతారు.కావున పుంగనూరు నియోజక వర్గ జనసేనా నాయకులు, మండల నాయకులు, వీరమహిళలు, కార్యకర్తలు పాల్గొని జనసేన శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయవల సినదిగా కోరుతున్నాము. ఈ కార్య క్రమంలో జనసేనా నాయకులు చిన్నారాయల్ , పగడాల రమణ, శివ కుమార్ రెడ్డి, విరూపాక్ష, నరేంద్రరెడ్డి , నరేష్, చైతన్య, చిన్నా, జయపాల్ రెడ్డి, భాస్కర రెడ్డి,వెంకటరమణ రెడ్డి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తాగు నీటి కష్టాలు పడుతున్న ప్రజలు దాహం తీర్చిన ఎమ్మెల్యే షాజాహాన్ బాషా



రామసముద్రం నవంబర్ 22 ( రాయల్ జర్నలిజం )రామసముద్రం మండలంలోని ఏ కొత్తూరు గ్రామంలో తాగు నీరు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రజలు.వెంటనే మండల టిడిపి అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ ఎలవా నెల్లూరు గ్రామస్థులు వారి కష్టాలు చెప్పగా వెంటనే టిడిపి అధ్యక్షులు ఎమ్మెల్యే షాజాహాన్ బాషా కు తెలపగా వెంటనే స్పందించి మండల గ్రాంట్ కింద బోరు మంజూరు చేశారు. శనివారం తాగునీటి కోసం కొత్త బోరు మండలపార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడు వాహనానికి పూజ చేసి ప్రారంభించారు.ఈకార్యక్రమం లో టిడిపి పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్, ఎంపీటీసీ ఈశ్వర్, పెద్దకురపల్లి ఇంచార్జి వేణుగోపాల్ మరియు ఆన్సరబాషా,గ్రామ స్థులు తదితరులు పాల్గొన్నారు.

## REDS' NGO Samasta Children's Day celebrations



Rayal journalisam siddavatam Novembe r23 November 14th nunchi , Nove mber 20th Varaku Vont imitta mandalam & siddavatam mandal una government schools (Takkolu , bhakrapeta, vontim itta, mantapanapalle, siddhavatam, 11th battalion scho ols) nandu' Essay Writing , Draw ing and Quiz ' competition exams pettadam Jarigindi , geli china variki ee roju na November 23th na 'prize distribution' Jarigi ndi indhulo (REDS NGO) , aduryamlo Jarigindi indhulo REDS staff Qudinater Ravi Sir , CSW Siddha rtha Paalg onaru...

## శిబ్యాల గ్రామం లోఉచిత వైద్య మెగా శిబిరం



రాయల్ జర్నలిజం రాయచోటి నవంబర్ 23: రాయచోటి పట్టణంలో ని శిబ్యాల గ్రామ సర్పంచ్ బి.నాగ మణి ప్రజా సేవే లక్ష్యం గా ముందుకు సాగుతున్నారు.గ్రామ ప్రజల ఆరోగ్య భద్రత దృష్టిలో ఉంచుకొని శిబ్యాల గ్రామంలో తిరుపతి లోని ఎంతో ప్రఖ్యాతి గాంచిన రామా దేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య బృందంచే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు.ఈ వైద్య శిబిరానికి %ణ=%"సత్య నారాయణ రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ శిబిరంలో బి పి,షుగర్,కీళ్ళ నొప్పులు మొదలగు వాటికీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ ఉచిత వైద్య శిబిరానికి వృద్దులు, ఆరోగ్య సమస్యలు ఉన్న అనేక మంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హలో మాల చలో పలమనేరు



రామసముద్రం. నవంబర్ 23 రాయల్జర్నలిజం.రామసముద్రం మండలం నుండి మాలమహానాడు నాయకులు పలమనేరు పట్టణం నందు జెండామటం కమ్యూనిటీ హాల్ వరకు మాలమహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ నుండి జెండామటం కమ్యూనిటీ హాల్ వరకు ఊరేగింపు కార్యక్రమం జరిగినది. అనంతరం కమ్యూనిటీ హాల్ నందు భారీ బహిరంగ సభ మీటింగ్ జరిగినది. రామసముద్రం మండలం నుండి అధిక సంఖ్యలో మాలమహానాడు నాయకులు, మాలసోదరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం మాల మహానాడు మండల అధ్యక్షులు కృష్ణప్ప,మాలమహానాడు నాయకులు బాలాజీ,నారాయ ణస్వామి, బి.భాస్కర్,రాజప్ప,శేషు,అరికెల పవన్,నం`సింహులు,మాల మహానాడు మదనపల్లి నియోజకవర్గ సభ్యులు అంబరీష్,లక్ష్మీనారాయణ,మాలమహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా సీఎం సహాయనిధి.. వేగేశన

రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 23: అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.



1. బాపట్ల మండలం అడవి గ్రామానికి చెందిన చింతకాయల మంగ కు 300819/- రూపాయలు,
2. బాపట్ల మండలం ముత్తాయపాలెం గ్రామానికి చెందిన చింతా శ్రీనివాసరావు కు 214392/- రూపాయలు,
3. బాపట్ల మండలం మూలపాలెం గ్రామానికి చెందిన బడుగు మహేంద్ర కు 180831/- రూపాలు
4. బాపట్ల మండలం ఈస్ట్ బాపట్ల గ్రామానికి చెందిన పోతూరి రాజ్యలక్ష్మి కు 158790/- రూపాయలు
5. బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెం గ్రామానికి చెందిన కొమ్మినేని ప్రమీల కు 158000/- రూపాయలు
6. బాపట్ల మండలం చెరువు జమ్మలపాలెం గ్రామానికి చెందిన మెట్ల సుబ్బారావు కు 95537/- రూపాయలు
7. బాపట్ల మండలం కంకటపాలెం గ్రామానికి చెందిన నక్కల శివాజీ కు 92892/- రూపాయలు
8. బాపట్ల మండలం అడవి గ్రామానికి చెందిన గొసల వీరయ్య కు 65290/- రూపాయలు
9. బాపట్ల మండలం ముత్తాయపాలెం గ్రామానికి చెందిన నక్కల శివకృష్ణ కు 51310/-
10. బాపట్ల పట్టణం బేతని కాలనీకి చెందిన కావూరి లక్ష్మీ కు 104390/- రూపాయలు
11. బాపట్ల పట్టణం శ్రీనివాస నగర్ కి చెందిన పోగుల నారాయణరావు కు 95537/- రూపాయలు
12. బాపట్ల పట్టణం దగ్గుమళ్లీవారిపాలెం చెందిన బడుగు జీవమ్మ కు 25000/- రూపాయలు
13. కర్లపాలెం మండలం బుద్ధం గ్రామానికి చెందిన మద్దిబోయిన వెంకటేశ్వర్లు కు 267680/- రూపాయలు
14. కర్లపాలెం మండలం చింతయపాలెం గ్రామానికి చెందిన అలిక చాముండేశ్వరి కు 96630/- రూపాయలు
15. కర్లపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన యాసం వెంకట నవీన్ కు 67600/- రూపాయలు
16. కర్లపాలెం మండలం యాజలి గ్రామానికి చెందిన నూతనపాటి అరుణ్ కుమార్ కు 66048/- రూపాయలు
17. కర్లపాలెం మండలం పాత నందాయపాలెం గ్రామానికి చెందిన రావి అంజిరెడ్డి కు 45573/- రూపాయలు
18. పిట్టలవానిపాలెం మండలం భవనంవారిపాలెం గ్రామానికి చెందిన చిరసాని ఝాన్సీ వాణి కి 121329/- రూపాయలు
19. పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామానికి చెందిన మహమ్మద్ సిరాజ్ కు 43400/- రూపాయలు

చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు గారు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడం తోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజుకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

రాయల్ జర్నలిజం
ద్వైభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# చైర్ పర్సన్ కత్తెర హెన్రీ క్రిస్టీనా అధ్యక్షతన ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 23: రైతు పక్షపాతిగా కూటమి ప్రభుత్వం ప్రత్తి కొనుగోలుతో పాటు, రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెన్రీ క్రిస్టీనా అధ్యక్షతన జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది . ఈ సమావేశంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, లోక్ సభ ప్యానెల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణా ప్రసాద్, శాసన మండలి సభ్యులు కేఎస్ లక్ష్మణరావు, మురుగుడు హనుమంతరావు, చంద్రగిరి ఏసురత్నం, మర్రి రాజశేఖర్, శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు, నక్కా ఆనంద్ బాబు, పల్నాడు జిల్లా సంయుక్త కలెక్టర్ జి సూరజ్ భరద్వాజ్ ధనుంజయ్, బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖార్ జైన్, అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాద్ పాల్గొన్నారు. జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెన్రీ క్రిస్టీనా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గ్రామాల సమగ్ర ఆభివృద్ధి కోసం 15 వ ఆర్థిక సంఘం నిధులను నేరుగా పంచాయితీ అకౌంట్ లకే జమ చేయటం జరిగిందన్నారు. గత ప్రభుత్వం పంచాయితీ నిధులను దారి మళ్లించి గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడేలా చేసిందన్నారు. ప్రాధాన్యత క్రమంలో అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించటం జరుగుతుందన్నారు. సమావేశంలో ఎజెండాకు సంబంధించి వ్యవసాయం మరియు అనుబంధ శాఖలు, విద్యాశాఖ, వైద్యారోగ్యశాఖ, జలవనరుల శాఖ ల తదితర అంశాలపై చర్చించారు. గుంటూరు నగరానికి శంకర్ విలాస్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు, 100 కోట్లతో రాజధాని ప్రాంతంలో డేటా సెంటరు, ఈఎస్ఐ, ఆయూష్ ఆసుపత్రుల మంజూరుకు కృషి చేసిన కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ ను శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, జిడ్పీటీసీలు తదితరులు అభినందనలు తెలిపారు. ఈ సంధర్భంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహయ మంత్రి మాట్లాడుతూ కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా మద్దతు ధరకు రైతుల వద్ద పత్తి కొనుగోలు పై ఉన్న సమస్యలు తెలుసుకోగానే తక్షణమే స్పందించి సంబంధిత కేంద్ర మంత్రి వర్యులతో మాట్లాడి సీసీఐ కేంద్రాల్లో పత్తికొనుగోలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. ఇంకా ఏదైనా సమస్యలు ఉన్నా తెలియజేస్తే పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. తేమశాతం వలన రైతులకు ఇబ్బంది లేకుండా సాధ్యమైనంత వరకు కొనుగోలు చేయాలని సీసీఐ అధికారులను ఆదేశించటం జరిగిందన్నారు. దుగ్గిరాలలో కోల్డ్ స్టోరేజీ అగ్నిప్రమాదం వలన నష్టం జరిగిన పసుపు రైతులకు త్వరలోనే భీమా పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అజెండా అంశాల చర్చ సందర్భంగా లోక్ సభ ప్యానెల్ స్పీకర్ బాపట్ల పార్లమెంటరీ సభ్యులు తెన్నేటీ కృష్ణప్రసాదు మాట్లాడుతూ రైట్ టూ ఎడ్యూకేషన్ యాక్ట్ అమలుకు సంబంధించి నిర్లక్ష్యం వహించే ప్రైవేటు విద్యాసంస్థల వివరాలు అందరికి తెలిసేలా ప్రదర్శించాలన్నారు. రైట్ టు ఎడ్యూకేషన్ యాక్ట్ అమలుకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందులు, వివరాలను అందించాలన్నారు. శాసన మండలి సభ్యులు కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాక్రమాల్లో ప్రోటో కాల్ అధికారులు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయం భవనం నిర్మాణానికి నిధులు మంజూరుకు కేంద్రమంత్రి చొరవ చూపాలన్నారు. అర్హత ఉన్న కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డుల మంజూరుతో పాటు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయాలన్నారు. కాకుమాను లోని బాలికల వసతి గృహానికి తక్షణమే నీటి సౌకర్యం కల్పించాలన్నారు. గుంటూరు ఛానల్ ఆధునీకరణ పనుల భూసేకరణ ప్రక్రియకు వెంటనే నిధులు మంజూరు చేసి పనులు త్వరితగతిన ప్రారంభించాలన్నారు.శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ మాట్లడుతూ నియోజకవర్గ, మండల, గ్రామస్థాయిలో ప్రభుత్వ కార్యాక్రమాల్లో అధికారులు ప్రోటోకాల్ పాటించేలా జిల్లా కలెక్టర్లు శాసనసభ్యులను సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలన్నారు. తేమ శాతం వలన రైతులను ఇబ్బంది పెట్టకుండా సీసీఐ అధికారులు ప్రత్తి కొనుగోలు చేయాలని, పల్నాడులో ధాన్యం సేకరణ కేంద్రాలను మార్కెటింగ్ శాఖ అధికారులు ప్రారంభించాలన్నారు. శాసనమండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ కల్తీ విత్తనాలు, పురుగుమందులు విక్రయాలపై వ్యవసాయశాఖ అధికారులు పకడ్బందీగా విజిలెన్స్ కేసులు నమోదు చేయాలన్నారు. వరికపూడిశిల ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు విజన్ 2047కు అనుగుణమైన అంశాలతో ఏజెండాను అధికారులు రూపొందించాలన్నారు. జిల్లాలో సాగు చేస్తున్నప్రతి ఎకరాన్ని ఈ క్రాప్ బుకింగ్ లో నమోదు అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అర్హత ఉన్న వారికి కౌలు రైతు కార్డులు మంజూరు చేయాలన్నారు. భూముల మీద యజమానులకు, పంట మీద కౌలు రైతులకు బ్యాంకులు రుణాలు మంజూరు చేసేలా తీర్మానం చేయాలన్నారు. శాసనసభ్యులు నక్కా ఆనద్ బాబు మాట్లాడుతూ డెల్టా ప్రాంతంలో వరి కోతలు ప్రారంభమైనందున వెంటనే దాన్యం సేకరణ కేంద్రాలు ప్రారంభించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలో జడ్పీటీసీ, ఎంపీటీసీలు మాట్లాడుతూ అమరావతి, రెంటచింతలలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుకు తీర్మానం చేయాలన్నారు. అమరావతిలోని సాంఘీక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో యుద్ధప్రాతిపదికన విద్యార్ధినులకు బెడ్ లు ఏర్పాటు చేయాలన్నారు. ఎత్తిపోతల, సిరిగిరిపాడు, వినుకొండలోని గిరిజన, సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు. జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో ఫీజులలో 50 శాతం రాయితీ కల్పించాలన్నారు. అమరావతిలోని సీహెచ్సీ ని 50 బెడ్ ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని, మార్చురీలోని ఫ్రీజర్ కు మరమ్మత్తులు చేయాలన్నారు. గురజాల నియోజకవర్గంలోను, భట్టిప్రోలులోని ప్రాధమిక ఆరోగ్యకేంద్రాలలో వైద్యులు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరావుపేట ఏరియా ఆసుపత్రిలో మందులు కొరత, స్పెషలిస్ట్ వైద్యులను నియమిం చాలన్నారు. సదరం సర్టిఫికేట్ల మంజూరులో ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వట్టిచెరుకూరు రింగు రోడ్డు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న ఆక్రమణలు తొలగించి రోడ్డు నిర్మించాలన్నారు. ఆహార పదార్థాల కల్తీని అరికట్టేలా అధికారులతో తనిఖీ చేయించాలన్నారు. పాఠశాల వద్ద నాసిరకం తినుబండరాలు విక్రయాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలన్నారు. బాపట్ల జిల్లా డెల్టా ప్రాంతంలోను, పల్నాడు జిల్లాలో సాగర్ కెనాల్స్ లో ఇరేగేషన్ కెనాల్స్ సక్రమంగా ప్రవహించేలా శుభ్రం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రొటోకాల్ ఉల్లంఘనలు జరగకుండా జీఏడీ జారీ చేసిన మార్గదర్శకాలు సక్రమంగా అమలు జరిగేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తామన్నారు. కాకుమాను లోని బాలికల వసతి గృహానికి నీటి సౌకర్యం పనులపై అధికారులు 24 గంటల్లో చర్యలు తీసుకోవాలన్నారు. పల్నాడు సంయుక్త కలెక్టర్ జి సూరజ్ భరద్వజ్ ధనుంజయ్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాక్రమాల్లో ప్రోటోకాల్ విరుద్ధంగా ఏర్పాటు చేసిన శిలఫలకాలు సంబంధిత అధికారులతో మార్పు చేసేలా చర్యలు తీసుకుంటామని, నిబంధనలు పాటించని అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. అనుమతులు లేకాండా పొలాల్లో వేసే వెంచర్లపై చర్యలు తీసుకుంటామన్నారు, ఆరోగ్యకేంద్రాల్లో అత్యవసర పరికరాల మరమ్మత్తుకు నిధులు మంజూరు చేస్తామన్నారు. గిరిజన, సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల సందర్శించి సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామన్నారు.





బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖార్ జైన్ మాట్లాడుతూ ధాన్యం సేకరణ కేంద్రాలు మంగళవారం లోపు ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయటం జరిగిందన్నారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో వైద్యారోగ్యశాఖ అధికారులు మాట్లాడుతూ ఆకస్మికంగా గుండెనొప్పి వస్తే సమీప ఆరోగ్య కేంద్రాలకు వెళితే అక్కడ ఈసీజీ తీసి రిపోర్టును గుండెజబ్బుల నిపుణులకు పంపుతారని, అది గుండెనొప్పి అని నిర్ధారణయితే వెంటనే రూ.45,000 విలువ కలిగిన మందును వైద్యులు ఉచితంగా అందించటం జరుగుతుందన్నారు. ప్రతి ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని, ఇప్పటి వరకు గుండె నొప్పి వచ్చిన 200 మందిలో 185 మంది కి వైద్యసేవలు అందించి కాపాడటం జరిగిందన్నారు. అదే విధంగా 70 సంవత్సరాలు దాటిన వారికి ఆయుష్మాన్ ఆరోగ్య కార్డులు అందిస్తున్నారని, 18 సంవత్సరాల లోపు విద్యార్ధులకు పూర్తి వైద్య పరీక్షలు జరుగుతున్నాయని, ఎన్సీడీ 3.ఓ పథకం ద్వారా 18 సంవత్సరాలు దాటిన వారికి కాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకునేలా ప్రజాప్రతినిధులు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ జ్యోతిబసు, ఉమ్మడి గుంటూరు బాపట్ల పల్నాడు జిల్లాల అధికారులు జడ్పీటీసీలు, ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు

# 27 న బాల వివాహ ముక్త్ భారత్‌కు శ్రీకారం: కలెక్టర్ శ్యాం ప్రసాద్



**పార్వతీపురం** బాల వివాహ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని జిల్లాలో పెద్ద ఎత్తున చేపట్టుట జరుగుతుందన్నారు జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్. బాల వివాహ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నవంబర్ 27న న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కేంద్ర మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రి ప్రారంభిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించుటకు అవగాహన కల్పించేందుకు బాల వివాహ ముక్త్ భారత్ ప్రచారాన్ని ప్రారంభిస్తున్నారని ఆయన వివరించారు. "యావత్తు ప్రభుత్వం", "యావత్తు సమాజం" విధానంతో ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. బాల్య వివాహాలు జరగరాదని ప్రభుత్వ ధ్యేయమని, బాల్య వివాహాలు మానవ హక్కుల ఉల్లంఘనలో అత్యంత దారుణమైన రూపాలలో ఒకటిగా ప్రభుత్వం భావిస్తోందని ఆయన చెప్పారు. ప్రధాన మంత్రి నిర్దేశించిన 'విక్షిత్ భారత్' లక్ష్యాన్ని సాధించడంలో ప్రధాన ఆటంకంగా ఉందనే భావన ఉందని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా 'ఆంధ్రప్రదేశ్ బాల్య వివాహాల నిషేధ నియమాలు, 2023 మేరకు జిల్లా, డివిజనల్, ప్రాజెక్ట్ స్థాయిలో బాల్య వివాహాల నిషేధ అధికారులను నియమిస్తూ నోటిఫై చేసిన మేరకు మండల, గ్రామ, మునిసిపల్ స్థాయిలలోను నియమించడం జరుగుతుందని ఆయన చెప్పారు. జిల్లా జిల్లా కలెక్టర్ జిల్లా బాల్య వివాహాల నివారణ అధికారిగా వ్యవహరిస్తారని, డివిజనల్ స్థాయిలో రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ /సబ్-కలెక్టర్, ప్రాజెక్ట్ స్థాయిలో చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్లు, మున్సిపాలిటీలు, మునిసిపల్ కమీషనర్లకు, మండల స్థాయిలో తహశీల్దార్లు, పాఠశాల విద్యాశాఖ మండల విద్యాశాఖ అధికారులు, పంచాయితీ రాజ్ శాఖ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సూపర్‌వైజర్లు తదితరులు బాల్య వివాహాల నివారణ అధికారిగా వ్యవహరిస్తారని ఆయన చెప్పారు. జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) చట్టం, 2015 నిబంధనల ప్రకారం నియమించిన చైల్డ్ వెల్ఫేర్ పోలీస్ ఆఫీసర్ వారి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికార పరిధిలో బాల్య వివాహాల నివారణ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, గ్రామ స్థాయిలో గ్రామ రెవెన్యూ అధికారులు. అర్బన్‌లో మున్సిపల్ వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు, సంబంధిత గ్రామం / వార్డు సచివాలయం మహిళా రక్షణ కార్యదర్శి / మహిళా పోలీస్ తమ పరిధిలో చర్యలు తీసుకుంటారని చెప్పారు. చట్టం మరియు నియమాల అమలును జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్, డివిజన్ స్థాయిలో రెవెన్యూ డివిజనల్ అధికారులు నోడల్ అధికారులుగా ఉంటారని ఆయన చెప్పారు. ప్రతి గ్రామంలో గ్రామ/వార్డు బాల్య వివాహ నిషేధం మరియు పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయని ఆయన అన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్/కౌన్సిలర్/కార్పొరేటర్, స్థానిక స్కూల్ హెడ్ మాస్టర్/టీచర్, స్వయం సహాయక బృందం/గ్రామ సమాఖ్య సభ్యులు, పంచాయతీ మహిళా సభ్యులు, గ్రామం/వార్డు సచివాలయం ఎ ఎన్ ఎం , బాలల హక్కులపై ఆయా ప్రాంతంలో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, యూత్ ఆర్గనైజేషన్ నుండి సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్త, మహిళా రక్షణ కార్యదర్శి/ మహిళా పోలీస్ తదితరులు సభ్యులుగా ఉంటారని ఆయన అన్నారు. బాల్య వివాహాల నిరోధానికి అనుసరించాల్సిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్, వ్యూహం ప్రభుత్వం రూపొందించిందని ఆయన వివరించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, హెల్పర్లు, ఏ ఎన్ ఎం, ఇతర ఆరోగ్య కార్యకర్తలు, పోలీసు అధికారులు, బాల్య వివాహాల నిషేధ అధికారులు, స్థానిక సంఘం నాయకులు, స్థానికంగా ప్రభావవంతమైన విద్యావేత్తలు, ఉపాధ్యాయులు పాల్గొనాలని ఆయన కోరారు . అన్ని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, పంచాయతీ రాజ్ సంస్థలు, పట్టణ స్థానిక సంస్థల నుండి ఎన్నికైన ప్రతినిధులు, సామాజిక, పౌర సంస్థలు బార్ కౌన్సిల్‌లు/లీగల్ సర్వీసెస్ అథారిటీలలో సభ్యులుగా ఉన్న స్థానిక న్యాయవాదులు మరియు ఎన్ జి ఓ లు లేదా పౌర సమాజ సంస్థలు ప్రచారాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో తల్లిదండ్రులు, యుక్తవయస్సులో ఉన్న బాలికలు, బాలికలు, మతపరమైన సంస్థల అధిపతులు, స్వచ్ఛంద సంస్థ సహచరులు, బాల్య వివాహాల నిరోధక అధికారులందరూ బాల్య వివాహాలకు మద్దతు ఇచ్చుటకు ప్రతిజ్ఞలో భాగస్వామ్యం కావాలని ఆయన అన్నారు. 27వ తేదీ

# మహారాష్ట్రలో బిజెపి కూటమి తిరుగులేని విజయం



రాయల్ జర్నలిజం రాజంపేట నవంబర్ 23:రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో నేడు మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో మహా రాష్ట్రలోని 288 స్థానాలు గాను 220 స్థానాలు బిజెపి కూటమి విజయం సాధించి తిరుగులేని ఆదిత్యంతో ప్రజలు ఇచ్చిన తీర్పును ఘన విజయాన్ని పురస్కరించుకొని స్థానిక కార్యకర్తలతో మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ మహారాష్ట్రలో అఖండ మెజార్టీతో బిజెపి కూటమిని గెలిపించిన మహా రాష్ట్ర ప్రజలందరికీ మొదటిగా కృతజ్ఞతలు ధన్యవాదాలు ప్రపంచ నాయకుడుగా నరేంద్ర మోడీ గారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు నీతివంతమైన పరిపాలన కారణంగానే దేశంలో ఎక్కడ ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని మహారాష్ట్రలో కూడా గత ఐదు సంవత్సరాల్లో బిజెపి కూటమి ప్రభుత్వం మంచి సుపరిపాలన అందించిన కారణం గానే తిరిగి ప్రజలు ఆ కూటమిని అత్యధిక మెజార్టీతో మళ్ళీ తిరిగి గెలిపించడం జరిగిందని కేంద్రంలో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉండక ఉండబట్టే ఈ అభివృద్ధి సాధ్యమైందని ప్రజలు దీన్ని గుర్తించారని అన్నారు. రాబోవు రోజుల్లో భారతదేశం ఒక విశ్వ గురువుగా చూడాలనే లక్ష్యంతో పని చేస్తున్నటువంటి నాయకులు మన నరేంద్ర మోడీ గారిని 2 047 వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి కేంద్ర ప్రభుత్వం దానికి అందరూ కూడా మద్దతుగా నిలిచి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా నిలపడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సహకరించాలని వారి సందర్భంగా తెలియజేశారు. ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్ ఎప్పుడు కూడా ఈ దేశం పట్ల ప్రేమ కల్పంచకపోవడం కాకుండా ఎప్పుడు విదేశీయులకు మన శత్రు దేశాలకు వంత పాడుతూ దేశ ప్రతిష్టను దిగజార్చే విధంగా వ్యవహరిస్తున్న రాహుల్ గాంధీకి కాంగ్రెస్ పార్టీకి ఈ తీర్పు ఒక పెట్టని కోట లాంటిదని వారన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి హరిప్రసాద్ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి పాపయ్య బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర బిజెపి పార్లమెంట్ నాయకులు తోట నగేష్ బిజెపి మండల ఉపాధ్యక్షులు డాక్టర్ వేణు ప్రసాద్ రాజు బిజెపి పట్టణ కార్య దర్శి సుబ్రహ్మణ్యం నాయుడు బిజెపి నాయ కులు సుబ్రహ్మణ్యం ఆచారి హరికృష్ణ నర్సిం హులు టీ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

# పిఠాపురం ప్రజలకు శుభవార్త చెప్పిన ఏపీ ప్రభుత్వం.. ఉత్తర్వులు జారీ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పిఠాపు రం నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహి స్తున్నారు. గత ఎన్నికల్లో ఆయన అక్కడి నుంచి 70వేల పై చిలుకు ఓట్ల భారీ మెజారిటీతో విజయాన్ని కైవసం చేసుకున్నారు. ఆ సందర్భంగా పవన్ పిఠాపురం ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ ప్రాంతాన్ని, చుట్టుపక్కల ప్రాంతాలను అభివృ ద్ధి చేస్తానని చెప్పారు. తాజాగా తన హామీని నిలబెట్టుకున్నారు. పిఠాపురం ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఆఫ్ పిఠాపురం (పిఠాపురం ప్రాంత అభివృద్ధి సంస్థ)ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు.ముందుగా పిఠాపురం ఏరి యా డెవలప్ మెంట్ అథారిటీ (పాడా)గా ఏర్పాటు చేద్దామను కున్నారు. తర్వాత పేరు మార్చారు. దీనికి ఇటీవలే కేబినెట్ ఆమోదముద్ర వేసింది. పిఠాపురం లో ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తారు. సీనియర్ ఆర్డీవోను పనులు పర్యవేక్షించేలా ప్రాజెక్ట్ డైరెక్టర్ గా నియమిస్తారు. పిఠాపురంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల ఆర్థిక అభివృద్ధి, పేదరిక నిర్మూలనకు ప్రణాళికలు రూపొందించి వాటిని అమలు చేస్తారు. ఇక్కడి ప్రజల జీవన ప్రమాణాలను పెంచేలా నిర్ణయాలు తీసుకుంటా రు.కేబినెట్ ఆమోదం తెలిపినదాని ప్రకారం పిఠాపురం పట్టణంలో ఉన్న 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మారుస్తారు. దీనికి దాదాపు రూ.39 కోట్లు ఖర్చుచేయనున్నారు. దీనివల్ల పిఠాపురం పరిధిలోని ఎనిమిది మండలాల ప్రజలకు వైద్యసేవలు అందుతాయి. ప్రస్తుతం ఇక్కడ 20 మంది ఉద్యోగులు ఉండగా కొత్తగా 66 పోస్టులు రాబోతున్నాయి. పిఠాపురంలో ఆర్టీసీ బస్టాండ్ ను అభివృద్ధి చేయడం తో పాటు రోడ్ల మరమ్మతులకు రూ.3 కోట్లు, గ్రామీణ ప్రాంతాల రోడ్లకు రూ.10 కోట్లు కేటాయించారు. అలాగే రామ్ చరణ్ - ఉపాసన దంపతులు కూడా పిఠాపురంలో కొంత భూమిని కొనుగోలు చేశారు. ఇందు లో అపోలో ఆసుపత్రిని నిర్మిం చబో తున్నారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవ లందించేందుకు, పవన్ కల్యాణ్ కు మం చిపేరు వచ్చేలా వారు ఈ నిర్ణయం తీసు కున్నారు. త్వరలోనే ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభించబోతున్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# వణికిపోతున్న తెలంగాణ.. కనిష్ఠ స్థాయికి ఉష్ణోగ్రతలు, ఈ జాగ్రత్తలు తీసుకోండి

హైదరాబాద్ : తెలంగాణలో చలి పులి పంజా విసురుతోంది. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. హైదరాబాద్ నగరంతో పాటుగా శివారు ప్రాంతాల్లోనూ చలి తీవ్రత పెరిగింది. మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో 10 డిగ్రీలకు దిగువన ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ అధికారులు సూచించారు. తెలంగాణలో చలి తీవ్రత మరింత పెరగింది. గత రెండు మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోతున్నాయి. కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రికార్డు స్థాయిలో సింగిల్ డిజిట్ ఉష్ణగ్రతలు రికార్డ్ అవుతున్నాయి. ఇటీవల సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 9.5 డిగ్రీల సెల్సియ్ ఉష్ణోగ్రత నమోదైంది. అసిఫాబాద్ సిర్పూర్‌లో 9.9 డిగ్రీల సెల్సియస్ అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.' హైదరాబాద్ నగరంలో చలి తీవ్రత మరింత పెరిగింది. పలు ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు మరింతగా పడిపోతున్నాయి. చీకటి పడిందంటే చాలు నగరవాసులు వణికిపోతున్నారు. నగర శివార్లలో అయితే చలి తీవ్రత మరింత ఎక్కువగా ఉంది. ఉదయం పూట సూర్యుడు దర్శనమిచ్చే వరకు చలి తీవ్రత ఎక్కువగా ఉంటోంది. పొగ మంచు విపరీతంగా కురుస్తోంది. పలు ప్రాంతాల్లో 12 డిగ్రీలకు దిగువన ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. మరో మూడు రోజుల వరకు వాతావరణం పొడిగా ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.ఈనెల 26 లేదా 27న బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడుతుందని.. అప్పటి వరకు తెలంగాణలో పొడి వాతావరణం ఉంటుందని అధికారులు తెలిపారు. ఆ తర్వాత దక్షిణ తెలంగాణ జిల్లాలో వర్షాలకు ఛాన్స్ ఉందన్నారు. అయితే హైదరాబాద్ నగరంతో పాటుగా.. తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో నేడు పొడి వాతావరణం ఉంటుందని వెల్లడించారు. పగటి పూట ఉష్ణోగ్రతలు 30 డిగ్రీలుగా ఉంటుందని.. రాత్రిపూట 15 డిగ్రీల దిగువకు పడిపోతాయని చెబుతున్నారు. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు, బాలింత మహిళలు, గర్భిణీలు జాగ్రత్తగా ఉండాలని తెలంగాణ హెల్త్ డిపార్ట్‌మెంట్ హెచ్చరించింది. మారుతున్న వాతా వరణం, పెరుగుతున్న చలితో అనారోగ్య సమస్యలు వస్తాయని చెబుతు న్నారు. వేడి వేడి ఆహారం మాత్రమే తీసుకోవాలని.. కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచిస్తున్నారు. శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే ఉన్ని దుస్తులు ధరించాలని అంటున్నారు. .

# గుంటూరు జిల్లా మహిళలకు సూపర్ న్యూస్..



అమరావతి :గుంటూరు జిల్లాలో రాష్ట్రంలో తొలిసారిగా వినూత్న కార్యక్రమానికి ఎస్పీ సతీష్‌కుమార్ శ్రీకారం చుట్టబోతున్నారు. ఈ నెల 25న 'మహిళలపై హింస నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవం రోజు మహిళా మీ కోసం పేరుతో సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నారు. రాత్రి వేళల్లో మహిళలకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే పోలీసుల్ని సంప్రదించొచ్చారు. వారు వెంటనే అక్కడికి చేరుకుని వారిని తీసుకెళ్లి ఇళ్ల దగ్గర వాహనాల్లో డ్రాప్ చేస్తారు.గుంటూరు జిల్లా పోలీసులు మహిళల భద్రత కోసం వినూత్న కార్యక్రమాన్ని తీసుకొస్తున్నారు. 'మహిళా మీ కోసం' పేరుతో వాహనాలను అందుబాటులోకి తీసుకురాబోతున్నారు. గుంటూరు, తెనాలి, మంగళగిరిలో మహిళల కోసం ఈ ప్రత్యేక వాహనాలు ఉంటాయి. రాత్రివేళల్లో ఇబ్బందులు ఎదురైతే వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని వారిని వాహనంలో తీసుకెళ్లి వారి ఇళ్ల దగ్గర డ్రాప్ చేస్తారు. ఈ నెల 25న మహిళలపై హింస నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా ప్రారంభించనున్నారు. గుంటూరు జిల్లాలో మహిళలకు రక్షణగా ఉండేందుకు ఎస్పీ సతీష్‌కుమార్ ఈ మహిళా మీ కోసం కార్యక్రమాన్ని తీసుకొచ్చారు. ఈ మేరకు ప్రత్యేక వాహనాలు, హెల్ప్‌లైన్ నంబరును అందుబాటులోకి తీసుకొచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి రైళ్లు, బస్సుల్లో రాత్రి వేళ్లలో గుంటూరుకు వచ్చినప్పుడు.. వాహనాలు అందుబాటులో లేక ఇబ్బందికర పరిస్థితులు ఉంటే హెల్ప్‌లైన్ నంబరుకు, టోల్ ఫ్రీ నంబరు 112కు ఫోన్ చేయొచ్చని చెబుతున్నారు పోలీసులు. వెంటనే పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకుని సురక్షితంగా ఇళ్లకు తీసుకెళతారు. మహిళలు, బాలికలు వేధింపులు ఎదుర్కొంటున్నా కూడా ఈ నంబర్లకు ఫిర్యాదు చేయొచ్చన్నారు. పోలీసులు హెల్ప్‌లైన్ నంబరు 97464 14641 అందుబాటులోకి తీసుకొచ్చారు.మహిళా మీ కోసం కార్యక్రమంలో భాగంగా గుంటూరులో నాలుగు కార్లు, ఎనిమిది బైక్‌లను సిద్ధం చేశారు. తెనాలిలో రెండు కార్లు, నాలుగు బైక్‌లు.. మంగళగిరిలో రెండు కార్లు, నాలుగు బైక్‌లు అందుబాటులో ఉంచుతున్నారు. ఈ వాహనాలకు జీపీఎస్ కూడా అమర్చారు.. ఇవి గస్తీ తిరుగుతుంటాయి. పోలీస్ కంట్రోల్ రూమ్‌లోని హెల్ప్‌లైన్ నంబరుకు ఎవరైనా కాల్ చేస్తే.. వెంటనే అక్కడి సీఐ ఆధ్వర్యంలో సిబ్బంది సమీపంలో ఉన్న గస్తీ వాహనంలోని సిబ్బందికి సమాచారం ఇస్తారు. వారు వెంటనే బాధిత మహిళల దగ్గరకు వెళతారు.. తీసుకెళ్లి జాగ్రత్తగా ఇంటి దగ్గర డ్రాప్ చేస్తారు.మహిళా మీ కోసం కార్యక్రమం కోసం 25 మంది మహిళా కానిస్టేబుళ్లకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. అంతేకాదు ఆయా స్టేషన్ల పరిధిలోని సిబ్బంది సహకారమూ తీసుకుంటారు. ఫోన్ వచ్చిన వెంటనే సిబ్బంది వాహనం వెళ్లిందా? లేదా? మహిళలను గమ్య స్థానాలకు చేర్చారా? లేదా? జీపీఎస్ ద్వారా ఎస్పీ సతీష్‌కుమార్ స్వయంగా పర్యవేక్షిస్తారు.. మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ సుబ్బారావు ఈ బాధ్యతల్ని చూస్తారని తెలిపారు. రాత్రివేళ మహిళలు ఇబ్బంది పడకూడదనే ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్. మహిళలకు భద్రతకు సంబంధించి ఏ అవసరం వచ్చినా తమ హెల్ప్‌లైన్ నంబరుకు ఫోన్ చేసి చెప్పొచ్చన్నారు. ఐదు నిమిషాల్లో పోలీసులు అక్కడికి చేరుకుంటారని.. వారిని వాహనంలో వారి గమ్యస్థానాలకు తీసుకెళతారన్నారు. మహిళలకు రక్షణ కల్పించడం బాధ్యత అన్నారు.

# ఏపీలో మహిళలకు ముఖ్య సూచన.. ఆ పథకంపై అనుమానాలొద్దు: మంత్రి కీలక ప్రకటన



అమరావతి : ఏపీలో దీపం 2 పథకం మూడు వారాల్లోనే అద్భుతంగా 50 లక్షల మైలురాయిని దాటామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కృష్ణలంకలో దీపం పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్‌లను మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కృష్ణలంకలో అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా పథకం అద్భుతంగా అమలవుతోందన్నారు. ఈ పథకంపై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని.. దుష్ప్రచారాన్ని నమ్మొద్దన్నారు మంత్రి మనోహర్.రాష్ట్రంలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం విజయవంతంగా అమలవుతుందన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. ఈ పథకం పారదర్శకంగా కొనసాగుతున్నా.. కొందరు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గంలో మంత్రి దీపం 2 పథకం ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పథకం లబ్ధిదారులతో మాట్లాడారు. ఏపీ ప్రభుత్వం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఉద్దేశంతో ఈ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. దీపం-2 పథకం లబ్ధిదారుల సంఖ్య మూడు వారాల్లోనే 50 లక్షల మైలురాయిని చేరుకుందని తెలిపారు.దీపం పథకానికి గ్యాస్ కనెక్షన్, ఆధార్ కార్డు, వైట్ రేషన్ కార్డు ఉండాలని తెలిపారు మంత్రి. కొందరు వైఎస్సార్‌సీపీ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని.. ఎవరూ నమ్మొద్దని కోరారు. ఇటీవల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విచిత్రంగా.. రాష్ట్రంలో కోటి 85 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని చెప్పారని.. అదనంగా ఉన్న 30 లక్షల గ్యాస్ కనెక్షన్‌లు ఇంట్లో కూర్చుకుని బటన్ నొక్కారా అంటూ ఎద్దేవా చేశారు. గ్యాస్ కంపెనీలు ఇచ్చిన సమాచారం మేరకు కోటి 55 లక్షల 200 కనెక్షన్‌లు మాత్రమే ఉన్నాయన్నారు. ఇప్పటికే రూ.894 కోట్లు అడ్వాన్స్ కింద జమ చేశామన్నారు. 1999లోనే చంద్రబాబు దేశంలోనే మొదటిసారిగా మహిళల ఆరోగ్య భద్రత గురించి ఆలోచన చేసి దీపం పథకం అమలు చేశారని గుర్తు చేశారు.. ఉమ్మడి ఏపీలో గ్యాస్ బండలు ఇచ్చారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా మహిళల కోసం ప్రత్యేకంగా పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు నాదెండ్ల. దీపం పథకం విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు అవసరం లేదన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందుతాయని.. ఎవరికీ ఎటువంటి అపోహలు అవసరం లేదన్నారు. అలాగే ఇప్పటివరకు 521 ఫిర్యాదులు మాత్రమే వచ్చాయంటే ప్రభుత్వం ఈ పథకాన్ని ఎంత పారదర్శకంగా అమలు చేస్తుందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. వాస్తవానికి 2025 మార్చి 31 వరకు సమయం ఉన్నా సరే.. మూడు వారాల్లోనే 50 లక్షలమంది ఉచిత గ్యాస్ పథకాన్ని ఉపయోగించుకున్నట్లు తెలిపారు. గ్యాస్ బుక్ చేసుకున్న 48 గంటల్లోనే బ్యాంక్ అకౌంట్‌లలో డబ్బులు జమ చేసే విధంగా చర్యలు తీసుకున్నామ న్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ కూడా ఈ పథకాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు టీడీపీ ఎమ్మెల్యే గద్దె రామ్మోన్. గ్యాస్ సిలిండర్ బుక్ చేసిన 48 గంటల్లో అకౌంట్‌లలో డబ్బులు జామ చేయటం కూటమి ప్రభుత్వం పారదర్శక పాలనకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. అలాగే ప్రజలకు తక్కువ ధరలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నారని.. రేషన్ బియ్యం అక్రమాలను అరికట్టడం గొప్ప విషయమన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం.. మంచి ప్రభుత్వం అన్నారు.

# హైదరాబాద్-శ్రీశైలం హైవే 'ఎలివేటెడ్ కారిడార్'.. 4 వరుసలతో నిర్మాణం, కృష్ణా నదిపై భారీ వంతెన




హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల మధ్య హైదరాబాద్-శ్రీశైలం-నంద్యాల ప్రాంతాలకు ప్రయాణించేవారికి తీపి కబురు. ఈ మార్గంలో కొత్తగా ఎలివేటెడ్ కారిడార్ అందుబాటులోకి రానుంది. 62.5 కి.మీ మేర హైవే విస్తరణ చేపట్టనుండగా.. కృష్ణా నదిపై అదిరిపోయే ఐకానిక్ బ్రిడ్జి నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే శ్రీశైలానికి 9 కి.మీ దూరాభారం తగ్గనుంది.తెలుగు రాష్ట్రాల మధ్య హైదరాబాద్-విజయవాడ హైవే రద్దీగా ఉంటుందన్న విషయం తెలిసిందే. ఆ తర్వాత ఎక్కువగా హైదరాబాద్-శ్రీశైలం హైవేపై రాకపోకలు సాగిస్తుంటారు. ప్రతి నిత్యం ఈ రహదారిపై వేల సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి. రాయలసీమ ప్రాంతానికి వెళ్లేవారితో పాటుగా.. శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లేవారు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ నేపథ్యంలో హైవే విస్తరణకు కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. రహదారిపై పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ మార్గాన్ని విస్తరించేందుకు చీనాౡ× కసరత్తు చేస్తోంది.తెలంగాణలోని మన్ననూరు నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలం వరకు హైవే విస్తరణ పనులు చేపట్టనున్నారు. విస్తరణలో భాగంగా నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నారు. ఈ కారిడార్ నిర్మాణానికి కృష్ణా నది ప్రాంతం కీలకం కానుంది. కృష్ణా ఆనకట్ట దిగువన నదిని దాటేచోట నాలుగు వరుసలతో ఐకానిక్ బ్రిడ్జిని నిర్మించనున్నారు. అందుకు సంబంధిం చిన డిజైన్ ఇప్పటికే రూపొందించారు. ఈ ప్రణాళిక కార్యరూపం దాలిస్తే శ్రీశైలానికి తొమ్మిది కిలోమీటర్ల దూరం తగ్గే అవకాశముందని అధికారులు చెబుతున్నారు .ప్రస్తుతం శ్రీశైలం వెళ్లే రోడ్డుమార్గంలో ఈగలపెంట మీదుగా పాతాలగంగ దాటాక కృష్ణా నదిపై ఓ వంతెన ఉంది. ఆ వంతెన దాటితే ఆంధ్రప్రదేశ్ పరిధి ప్రారభం అవుతంది. అయితే నదికి ఇరువైపులా ఎత్తైన కొండల పైనుంచి కింది వరకు అనేక మూల మలుపులతో ప్రమాదకర ఘాట్ రోడ్డు ఉంటుంది. కృష్ణా నది దాటి ఏపీలో ప్రవేశించాక మళ్లీ ఘాట్ రోడ్డు మలుపులు తిరుగుతూ కొండపైకి చేరుకుంటుంది. ఈ మార్గంలో అధిక దూరం, సమయం, ప్రమాదకరంగా ప్రయాణించాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో కృష్ణా నదిపై కొత్తగా ఐకానిక్ వంతెన నిర్మాణాన్ని కేంద్రం ప్రతిపాదించింది.కృష్ణా నదిపై ప్రస్తుత రోడ్డుకు, శ్రీశైలం డ్యాంకు మధ్యలో వంతెన ఎలైన్‌మెంట్‌ను ఇప్పటికే ఖరారు చేశారు. కృష్ణా మీదున్న ప్రస్తుత రోడ్డును విస్తరించకుండా 'బైపాస్'గా కొత్త మార్గాన్ని డిజైన్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ వంతెన గరిష్ఠ ఎత్తు 173 మీటర్లుగా ఉంటుందని చెప్పారు. నది మీదుగా సాగే ఎలివేటెడ్ కారిడార్ సున్నిపెంట అవతలి వరకు... దాదాపు శ్రీశైలం వరకు సాగుతుందన్నారు. హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి విస్తరణ ప్రాజెక్టు పొడవు మొత్తం 62.5 కి.మీ కాగా.. ఇందులో 56.2 కి.మీ. అటవీమార్గం ఉంటుంది. మరో 6.3 కి.మీ. అటవీయేతర ఉండనుండగా.. మొత్తంగా 47.82 కి.మీ. పొడవున ఎలివేటెడ్ కారిడార్ (ఫ్లై ఓవర్)గా రహదారిని నిర్మించనున్నారు. హైదరా బాద్-శ్రీశైలం నాలుగు వరుసల కారిడార్ ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం రూ.7,688 కోట్లు కాగా.. కేంద్ర అటవీ శాఖ అనుమతుల కోసం ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు ప్రయత్ని స్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్-శ్రీశైలం-నంద్యాల హైవే ఎన్నెన్నో అందాలకు నెలవు. నల్లమల అడవి మీదుగా సాగే ఈ మార్గంలో కృష్ణా నది, ఘాట్‌రోడ్లు. అద్భుతమైన శ్రీశైలం డ్యాం, ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం, ఆక్టోపస్, ఫర్హాబాద్ వ్యూపాయింట్లు, టైగర్ సఫారీ, సలేశ్వరం, ఉమామహేశ్వర ఆలయాలు టూరిస్టుల మనసు దోస్తాయి. ఈ జాబితాలో ఐకానిక్ వంతెన కూడా చేరనుంది.

# లోన్ తీసుకోవాలనుకుంటున్నారా?

అమరావతి : దాదాపు అన్ని బ్యాంకులు.. అన్ని రకాల లోన్లు ఆఫర్ చేస్తుంటాయి. పర్సనల్ లోన్, హెూం లోన్, వెహికిల్ లోన్ ఇలా చాలానే ఉంటాయి. ఇక వీటిల్లో వడ్డీ రేట్లు తరుచుగా మారుతుంటాయి. ఇదంతా ఎంసీఎల్‌ఆర్‌పై ఆధారపడి ఉంటుంది. దీనిని బ్యాంకులు దాదాపు ప్రతి నెలా సవరిస్తుంటాయి. ఎంసీఎల్‌ఆర్ మారితే దానికి అనుగుణంగా లోన్లపై వడ్డీ రేట్లను కూడా మార్చాల్సి ఉంటుంది.మీరు బ్యాంకుల్లో పర్సనల్ లోన్ తీసుకోవాలని చూస్తున్నారా.. లేదా హెూం లోన్ కోసం చూస్తున్నారా. అయితే వడ్డీ రేట్ల గురించి కచ్చితంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక పర్సనల్ లోన్ల విషయానికి వస్తే.. వడ్డీ రేట్లు రెండు రకాలుగా ఉంటాయి. ఫ్లోటింగ్ రేట్లు, ఫిక్స్‌డ్ రేట్లు. ముందుగా మనం లోన్ తీసుకుంటే.. ఫ్లోటింగ్ వడ్డీ రేట్లపై అయితే.. బ్యాంకులు వడ్డీ రేట్లను మార్చినప్పుడు దానికి అనుగుణంగా ఈఎంఐ మారుతుంది. టెన్యూర్ మారుతుంది. అదే.. ఫిక్స్‌డ్ వడ్డీ రేట్లకు అయితే.. బ్యాంకు ఎంసీఎల్‌ఆర్ సవరించినా దీనిపై ఎలాంటి ప్రభావం పడదు. ఇక లోన్ వడ్డీ రేట్లను నిర్ణయించేముందు.. బ్యాంకుల్లో ఎంసీఎల్‌ఆర్ కీలకంగా వ్యవహరిస్తుంటుంది. ఎంసీఎల్‌ఆర్ అంటే మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు. దీనినే రుణ ఆధారిత వడ్డీ రేటుగా పరిగణిస్తారు. అన్ని బ్యాంకుల్లో ఒకే విధానం ఉండాలన్న ఉద్దేశంతో ఈ ఎంసీఎల్‌ఆర్ తీసుకొచ్చింది. దీని ప్రకారం ఎంసీఎల్‌ఆర్ కంటే తక్కువ వడ్డీకి బ్యాంకులు లోన్లు ఇచ్చేందుకు వీల్లేదు. ఎక్కువగా ఏడాది ఎంసీఎల్‌ఆర్‌కు కన్జ్యూమర్ లోన్లు లింక్ అయి ఉండాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేట్లకు అనుగుణంగా.. బ్యాంకులు ఎంసీఎల్‌ఆర్ సవరిస్తుంటాయి. ఇటీవల చాలా బ్యాంకులు ఎంసీఎల్‌ఆర్ సవరించాయి.ఇప్పుడు దేశంలోని టాప్-5 బ్యాంకుల్లో ఎంసీఎల్‌ఆర్ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.

# ఏపీలో కాలేజీలకు సీరియస్ వార్నింగ్.. రూ.15 లక్షలు జరిమానా, విద్యార్థులకు పండగే




అమరావతి : ఏపీలో ప్రైవేట్ కాలేజీలకు ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వకపోతే చర్యలు తప్పవని హెచ్చరించింది. నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.15 లక్షల జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అధిక ఫీజులు, కోర్సులు పూర్తయ్యాక కూడా సర్టిఫికేట్లు ఇవ్వకపోతే చర్యలు తప్పవని.. ఇటీవల కాలంలో ఈ అంశాలపై ఫిర్యాదులు వస్తున్నాయని ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ తెలిపింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో నిబంధనలు ఉల్లంఘించే ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం.. నిర్దేశిత ఫీజుల కంటే అధికంగా వసూలు చేయడం వంటి ఫిర్యాదులు వస్తున్నాయంది ఏపీ ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ హెచ్చరించింది. అలా నిబంధనలు ఉల్లంఘించే విద్యాసంస్థలకు రూ.15 లక్షల జరిమానా విధించే అధికారం కమిషన్‌కు ఉందని గుర్తు చేశారు.కొన్ని విద్యా సంస్థలు కోర్సు పూర్తైనా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని.. ప్రభుత్వ ఆదేశాల్లో పేర్కొన్న ఫీజు కంటే ఎక్కువగా వసూలు చేస్తున్నారని తమకు ఫిర్యాదులు వస్తున్నాయంటున్నారు. ఇలా చేయడం విద్యార్థుల చదువులు, ఉద్యోగ అవకాశాలను దెబ్బతీస్తాయి అని గుర్తు చేశారు. ఇలాంటి విద్యాసంస్థలకు జరిమానా, గుర్తింపు రద్దుచేసేందుకు యూనివర్శిటీకి సిఫార్సు చేసే అధికారం కమిషన్‌కు ఉందని తెలిపారు యూజీసీ నిబంధనల ప్రకారం ఒరిజినల్ సర్టిఫికెట్లను విద్యాసంస్థలు తీసుకోకూడదు అన్నారు. ఒకవేళ విద్యార్థులకు సమస్యలు ఉంటే ఫోన్ నంబర్లు 87126 27318, 08645-274445లకు ఫిర్యాదు చేయొచ్చని ఏపీ ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ తెలిపింది.మరోవైపు రాష్ట్రంలో విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఏపీ ప్రభుత్వం కొనసాగిస్తుందని మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలుపై శాసనమండలిలో మంత్రి స్పందించారు. ఇకపై కాలేజీల యాజమాన్యాల బ్యాంక్ అకౌంట్‌లకే ఫీజు రీయింబర్స్‌మెంట్ జమ చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ తల్లుల అకౌంట్‌లలో జమ చేసే విధానం తీసుకొచ్చిందని.. కానీ వారికి ఫీజులు చెల్లించలేదన్నారు. తల్లి బ్యాంక్ అకౌంట్‌లో, ఆ తర్వాత తల్లి-విద్యార్థి జాయింట్ అకౌంట్‌లో డబ్బులు జమ చేయడంతో ఇబ్బందులు పడ్డారన్నారు. ఇకపై ఈ విధానానికి గుడ్ బై చెప్పామని.. గతంలో ఉన్న విధానాన్ని మళ్లీ అమలు చేస్తామన్నారు. విద్యార్థులకు విడతల వారీగా ఫీజుల బకాయిలు కాలేజీలకు చెల్లిస్తామని.. అలాగే రాష్ట్రంలో పీజీ చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని చెప్పారు. గత ప్రభుత్వం మెస్ ఛార్జీలు, ట్యూషన్ ఫీజులు సరిగా చెల్లించలేదని.. విద్యార్థులకు న్యాయం చేస్తామన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# శ్రీశైలం వెళ్లే భక్తులకు ముఖ్యమైన గమనిక.. ఉచిత బస్సు సర్వీస్ ప్రారంభం



అమరావతి : శ్రీశైలం వచ్చే భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభించింది. వారాంతంతో పాటుగా పర్వదినాల్లో అధిక సంఖ్యలో శ్రీశైల క్షేత్రానికి భక్తులు తరలి వస్తున్నారు. దీంతో భక్తుల సౌకర్యార్థమై వారాంతపు రోజుల్లో శుక్రవారం సాయంత్రం 5 గంటల నుంచి సోమవారం మధ్యా హ్నం 2 గంటల వరకూ గణేశ్ సదన్ నుంచి అన్న ప్రసాద భవనం మీదుగా క్యూ కాంప్లెక్స్ వరకూ భక్తులు ఈ ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు .శ్రీశైలం వెళ్లే భక్తులకు ముఖ్యగమనిక. ఆలయ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు.. భక్తుల సౌకర్యార్థం శు క్రవారం ఉచిత బస్సును ప్రారంభించారు. శ్రీశైలంలో పర్వదినాలు, వారాంతపు సెలవు రోజుల్లో భక్తులు ఎక్కువ సంఖ్యలో క్షేత్రాన్ని సందర్శిస్తారు. శ్రీశైల క్షేత్రంలో భక్తులు ప్రయాణించేందుకు వీలుగా ప్రతి శుక్రవారం సాయంత్రం 5 గంటల నుంచి సోమవారం మధ్యాహ్నం 2 గంటల వరకు బస్సును అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఈ బస్సు గణేశ సదనం, అన్నప్రసాద భవనం మీదుగా క్యూ కాంప్లెక్సు వరకు ప్రయాణిస్తుందని తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎం నరసింహారెడ్డి ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.శ్రీశైలం మల్లన్న ఆలయం అన్నప్రసాద వితరణ సూపరింటెండెంట్ మధుసూదన్ రెడ్డి సస్పెండ్ అయ్యారు. తనిఖీల సమయంలో అందుబాటులో లేకపోవడంతో పాటు అన్న ప్రసాదంలో జరిగిన అరకొర పదార్థాలు వచ్చిన భక్తులకు వడ్డించినట్టు ఆరోపణలు వచ్చాయి. ఈవో పరిశీలనలో అన్న ప్రసాద నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించడంతో సూపరింటెండెంట్ మధుసూదన్ రెడ్డిని సస్పెన్షన్ చేసినట్లు దేవస్థానం ఈవో చంద్రశేఖర్ అజాద్ తెలిపారు. శ్రీశైలం వచ్చే భక్తులకు సేవలందించేందుకు ఉండే ఆలయ అధికారులు సిబ్బంది విధులు నిర్వహించడంలో అలసత్వం చూపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు ఈవో చంద్రశేఖర్ ఆజాద్. అక్రమాలకు పాల్పడితే ఎంతవారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఈవో శ్రీశైలంలో తనిఖీలు చేశారు.. భక్తులకు అందించే వైద్యసేవలను తెలుసుకుని దేవస్థానం ఆసుపత్రిని తనిఖీ చేసి మందుల పంపిణీ విధానంపై ఆరా తీశారు. అత్యవసర వైద్యసేవలతో పాటుగా ఆధునిక వైద్యపరికరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ఈవో ఆజాద్. అలాగే టిక్కెట్ కౌంటర్స్, ఆర్జిత సేవా టిక్కెట్లు, లడ్డూ తయారీ, అన్నదానం, విక్రయాలు, డొనేషన్లు, అకామిడేషన్, పెట్రోల్ బంక్స్, టీవీ ఛానల్ నిర్వహణలో లొపాలు లేకుండా చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని పలు సూచనలు చేశారు. శ్రీశైలం ఆలయ అధికారులు, ఉద్యోగులు విధుల విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవన్నారు.

# అనధికార స్టిక్కర్లు పెట్టుకుని వాహనాలు నడుపుతున్నారా? జర జాగ్రత్త.. లేకుంటే..




హైదరాబాద్ : అనధికారి స్టిక్కర్లు పెట్టుకొని వాహనాలు నడిపితే తెలంగాణ ట్రాఫిక్ పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నారు. ఎవరైనా ఎమ్మెల్యే ఆన్ డ్యూటీతో ఉన్నటువంటి స్టిక్కర్లు ఉంటే వాటిపై ఎంవీ ఆక్ట్ ప్రకారం ఇకపై కేసులు నమోదు చేయనున్నారు.మీ వాహనాలపై ఆన్ గవర్నమెంట్ డ్యూటీ, ఎమ్మెల్యే అని అనాధికారిక స్టిక్కర్లు ఉంటే క్రిమినల్ కేసులు తప్పవు అని అంటున్నారు ట్రాఫిక్ పోలీసులు.. ఈ స్టిక్కర్లను పెట్టుకొని ట్రాఫిక్ పాటుగా ఇతర కార్యకలాపాలకు పాల్పడుతున్నారని గుర్తించినటువంటి అధికారులు వీటిపై ఫోకస్ పెట్టారు. ఎవరైనా ఎమ్మెల్యే ఆన్ డ్యూటీతో ఉన్నటువంటి స్టిక్కర్లు ఉంటే వాటిపై ఎంవీ ఆక్ట్ ప్రకారం ఇకపై కేసులు నమోదు చేయనున్నారు. అనధికారిక స్టిక్కర్లు పెట్టుకొని వాహనాలు నడిపితే ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేయనున్నారు.వాహనాలపై అనాధికారిక స్టిక్కర్లు ఉంటే ఇకపై కేసుల నమోదు చేయనున్నారు ట్రాఫిక్ పోలీసులు.. ఆన్ డ్యూటీ ప్రజా ప్రతినిధుల వాహనాలంటూ స్టిక్కర్లు సైరన్లు అమర్చుకున్న కార్లు ఇతర వాహనాల యజమానులపై క్రిమినల్ కేసులను పోలీసులు నమోదు చేయనున్నారు. గతంలో కొంతమంది వాహన యజమానులు ప్రభుత్వ ఉద్యోగులకు కార్లను అద్దెకు పెట్టి ఆన్ గవర్నమెంట్ డ్యూటీ అని స్టిక్కర్లు అతికించారు. ప్రస్తుతం వారికి అద్దె ఇవ్వకపోయినా ఇప్పటికీ అదే స్టిక్కర్ వినియోగిస్తూ కార్లను నడుపుతున్నారు. కారుపై గవర్నమెంట్ ఆన్ డ్యూటీ కొనసాగించి ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు. ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన ఉల్లంఘన కిందకు వస్తుందని ట్రాఫిక్ ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఇటీవల కాలంలో హైదరాబాద్‌లోని సంతోష్ నగర్ పరిధిలో ఎమ్మెల్యే స్టిక్కర్‌తో ఓ ఖరీదైనటువంటి కారును టాఫిక్ పోలీసులు తనిఖీలు చేశారు. కారు లోపల సైరన్ కూడా ఉంది. కారులో ఎమ్మెల్యే గాని ఆయన కుటుంబం సభ్యులు కానీ ఎవరూ లేరు. దీంతో పోలీసులు విచారించగా వారు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవారుగా తేలింది. ఎమ్మెల్యే స్టిక్కర్ అతికించి దుర్వినియోగం చేయడం, అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ ఉండడంతో వాహన యజమానిపై కేసు నమోదు చేశారు. ఇకనుంచి వాహనాలపై అనాధికారిత వ్యక్తులు స్టిక్కర్ కలిగి ఉంటే ఎంవీ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ట్రాఫిక్ ఉన్నత అధికారులు చెబుతున్నారు.

# దేశానికే ఆదర్శంగా తెలంగాణ సర్వే..ఇంటింటి కుటుంబ సర్వేలో సరికొత్త రికార్డు..

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే శుక్రవారం నాటికి మరో కీలక మైలు రాయి దాటింది. అతి తక్కువ వ్యవధిలోనే రాష్ట్రంలో కోటి కుటుంబాల గణనను పూర్తి చేసింది. ఏడు జిల్లాల్లో నూటికి నూరు శాతం సర్వే పూర్తయింది.అన్ని వర్గాల సంక్షేమం, సామాజిక సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వే దేశంలోనే ఆదర్శంగా నిలిచి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే శుక్రవారం నాటికి మరో కీలక మైలు రాయి దాటింది. అతి తక్కువ వ్యవధిలోనే రాష్ట్రంలో కోటి కుటుంబాల గణనను పూర్తి చేసింది. సామాజిక సాధికారత లక్ష్యంగా అన్ని వర్గాలకు సమానమైన అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర ప్రయత్నం ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.నవంబర్ 6వ తేదీన మొదలైన ఈ సర్వే ద్వారా ఇప్పటివరకు 16 రోజుల్లో ఒక కోటి కుటుంబాల గణనను పూర్తి చేసింది. ఇంత తక్కువ సమయంలోనే కోటి కుటుంబాల వివరాలను సేకరించి కొత్త రికార్డు నెలకొల్పింది. దేశానికే ఆదర్శంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వే రాష్ట్రం నలుమూలాల విజయవంతంగా సాగుతోంది. ప్రజలందరూ స్వచ్ఛందంగా సర్వేలో పాలుపంచుకుంటున్నారు. మొత్తం 33 జిల్లాల్లో శు క్రవారం నాటికి దాదాపు ఎనిమిది జిల్లాల్లో సర్వే పూర్తయింది. ములుగు, జనగాం జిల్లాల్లో వందకు వంద శాతం పూర్తి కాగా నల్గొండ, మెదక్లో 99.9%, యాదాద్రి భువనగిరి, జగిత్యాల, గద్వాలలో 99% శాతం సర్వే పూర్తయింది. కామారెడ్డిలో 98.5%, మంచిర్యాల, అసిఫాబాద్, నిజామాబాద్, సిరిసిల్ల జిల్లాల్లో 98 శాతం సర్వే జరిగింది. వేరే ప్రాంతాల్లో నివాసముంటున్న వారు,



ఇండ్లకు తాళాలున్నవి.. ఇలాంటివి మినహాయిస్తే వీటన్నింటా సర్వే పూర్తయిందని అధికారులు తెలిపారు. మొదట్లో అనుమానాలు, అపోహలు వ్యక్తమైనప్పటికీ కుల గణనతో సామాజిక సాధికారతతో పాటు, భవిష్యత్తులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలందరి అభ్యున్నతికి ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు పిలుపునివ్వటంతో అన్ని వర్గాల్లో సర్వేపై సానుకూలత వ్యక్తమైంది. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు.. వివిధ దశల్లో దాదాపు లక్ష మందికిపైగా ఉద్యోగులు ఈ మహా యజ్ఞంలో పాలుపంచుకోవటం విశేషం. సర్వేలో ముందుగా నవంబర్ 6వ తేదీ నుంచి 8వ తేదీ ఇళ్ల గణనను ప్రభుత్వం చేపట్టింది. సర్వేలో బాగంగా రాష్ట్రంలో మొత్తం 1,16,14,349 కుటుంబాలున్నట్లు గుర్తించింది. నవంబర్ 9వ తేదీ నుంచి సర్వే ప్రారంభించింది. ఎన్యుమరేటర్లను ఇంటింటికీ పంపించి వివరాలను సేకరించటం ప్రారంభించింది. మొత్తం 1,16,14,349 కుటుంబాల్లో.. గ్రామీణ ప్రాంతాల్లో 64,41,183, పట్టణ ప్రాంతాల్లో 51,73,166 కుటుంబాలు ఉన్నట్లు సర్వేలో లెక్కతేలింది.ఈ సర్వే చేపట్టేందుకు మొత్తం 87,807 మంది ఎన్యుమరేటర్లు, గ్రామీణ ప్రాంతాల్లో 47,561, పట్టణ ప్రాంతాల్లో 40,246 మంది విధుల్లో ఉన్నారు. సర్వే జరుగుతున్న తీరును పరిశీలించటంతో పాటు ప్రతి పది మంది ఎన్యుమరేటర్లకు ఒక పర్యవేక్షకుడిని నియమించారు. రాష్ట్రవ్యాప్తంగా 8788 మంది సూపరింటెండెంట్లు సర్వేలో పాల్గొన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఒక కోటి గృహాల సర్వే పూర్తయింది. నవంబర్ 6న ప్రారంభమైన సర్వే శుక్రవారం నవంబర్ 22 నాటికి 1,01,40,767 కుటుంబాల వివరాలను సేకరించింది. మొత్తం 87.1 శాతం సర్వే పూర్తయింది. జన సాంద్రత ఎక్కువగా ఉండటంతో గ్రేటర్ హైదరాబాద్, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో సర్వే నెమ్మదిగా సాగుతోంది. అధికారం చేపట్టిన రెండు నెలల్లోనే ఫిబ్రవరి 4వ తేదీన సీఎం నేతృత్వంలో భేటీ అయిన రాష్ట్ర మంత్రివర్గం ఇంటింటి సర్వే ద్వారా కుల గణన చేసేందుకు నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 16వ తేదీన ఈ సర్వే చేపట్టేందుకు అసెంబ్లీలో ప్రభుత్వం తీర్మానం చేసింది.సెప్టెంబర్ 12వ తేదీన ఇంటింటి సర్వే కుల గణన చేపట్టేందుకు అవసరమైన విధి విధానాలను ఖరారు చేసేందుకు ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో ఆరుగురు మంత్రులతో ఏర్పాటైన సబ్ కమిటీ వివిధ దఫాలుగా సమావేశమైంది. అక్టోబర్ 9వ తేదీన మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన సిఫారసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల గణన పేరిట సర్వే చేపట్టాలని, ప్రణాళిక విభాగాన్ని నోడల్ ఏజెన్సీగా నియమించారు. అక్టోబర్ 10వ తేదీన ప్రణాళిక విభాగం సర్వేకు సంబంధించిన పూర్తి విధి విధానాలతో జీవో నెం.18 జారీ చేసింది.

# ఏపీలో స్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులకు గుడ్‌న్యూస్.. డిసెంబర్ 7న ఫిక్స్, రెడీగా ఉండండి



అమరావతి : ఏపీ ప్రభుత్వం మొత్తానికి టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి ముహూర్తం ఫైనల్ చేసింది. గతంలో రెండు, మూడుసార్లు వాయిదా పడిన ఈ సమావేశాన్ని నిర్వహించేందుకు సిద్ధమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా స్వయంగా ఈ సమావేశంలో పాల్గొంటారు. వచ్చే నెల 7న బాపట్లలో ఈ కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొంటారు.. ఈ మేరకు సమావేశానికి సంబంధించి ఏర్పాట్లను ముమ్మరం చేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే పలు సందర్భాల్లో వాయిదాపడిన టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి ముహూర్తం ఫిక్స్ చేసింది. వాస్తవానికి డిసెంబర్ 5న సమావేశం నిర్వహి స్తారని ప్రకటించగా.. తాజాగా డిసెంబర్ 7న సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ముఖ్యమ ంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమా నికి హాజరుకా నున్నారు. చంద్రబా బు వచ్చే నెల 7న.. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే మెగా పేరెంట్- టీచర్ మీటింగ్‌ను బాపట్ల మున్సిపల్ హైస్కూల్ వేదికగా ప్రారంభిస్తారు. దీనికి సంబంధించి విద్యాశాఖ ఇప్పటికే జిల్లా అధికారులకు సమాచారం ఇచ్చింది.బాపట్ల మున్సిపల్ హైస్కూ ల్‌ను కలెక్టర్ మురళీ జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్, ఇతర అధికారు లతో కలిసి పరిశీలించారు. పాఠ శాల ప్రాంగణంలో చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే హెలీప్యాడ్ కోసం జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలోని పోలీసు పరేడ్ మైదానం, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ క్రీడా మైదానాలను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని సూచించారు. ఏపీ ప్రభుత్వం నవంబర్‌లోనే టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రుల మెగా సమావేశాన్ని నిర్వహించాలని భావించింది.. కొన్ని అనివార్యమైన కారణాలతో వాయిదా పడింది.. ఇప్పుడు డిసెంబర్ 7న నిర్వహించేందుకు ముహూర్తం ఫిక్స్ చేశారు.మరోవైపు ఏపీ ప్రభుత్వ స్కూళ్ల పనిచేసే వేళల్లో మార్పులు చేయడంపై ఆసక్తకర చర్చ జరుగుతోంది. పాఠశాలల సమయం పెంపుపై భిన్నాభిప్రాయాలు వస్తున్నాయని కొందరు ఎమ్మెల్యేలు మంత్రి నారా లోకేష్ దృష్టికి తెచ్చారు. అయితే ప్రస్తుతం ఈ సమయం పెంపు పైలట్ ప్రాజెక్టుగా మాత్రమే అమలు చేస్తున్నామని.. వస్తున్న ఫీడ్ బ్యాక్‌కు తగ్గట్లు నిర్ణయా లను మార్చుకుంటామని మంత్రి స్పష్టత ఇచ్చారు. విద్యార్థుల్లో శారీరక, మానసిక వికాసం పెంచేలా స్పోర్ట్స్ యాక్టివిటీస్ పెంచుతామన్నారు లోకేష్.అంతేకాదు టీచర్ల బదిలీల్లో రాజకీయ జోక్యం లేకుండా ప్రత్యేక యాప్ తీసుకొస్తామని కూడా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇటీవల తెలిపారు. విద్యార్థులపై ప్రయోగాలు చేయకు ండా.. ప్రయోజకులుగా తీర్చిదిద్దాలన్నారు. విద్యా వ్యవస్థలో సంస్కరణలు రావాల్సిన అవసరం ఉందని..సాంకేతికతతో విద్యావ్యవస్థలో సత్ఫలితాలకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక డాష్‌బోర్డ్ ద్వారా విద్యార్థి సామర్థ్యాలు, నైపుణ్యాలు, విద్యాశాఖ ప్రగతి, అందిస్తున్న సౌకర్యాలను పర్యవేక్షిస్తున్నట్టు చెప్పారు. అత్యుత్తమ విద్యా విధానాలను అమలు చేస్తామన్నారు.విద్యార్థులకు సైన్స్ ఫేర్, క్రీడా పోటీలు నిర్వహించాలని.. అలాగే విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలు పెంపొందించేందుకు అవసరమైన కిట్లు అందిం చాలని సూచించారు మంత్రి లోకేష్. అలాగే పాఠశాలల్లో ఆయాలు, రాత్రి కాపలాదారులకు పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు ఇటీవల పెండింగ్ నిధుల్ని కూడా విడుదల చేసిన సంగతి తెలిసిందే. అలాగే ఉపాధ్యాయులపై యాప్‌లో భారం లేకుండా చూస్తామన్నారు.

# వామ్మో మరీ ఇంత ఘోరమా..కొడుకును హత్య చేసి పూడ్చి పెట్టిన తండ్రి.. బయటపడిన సంచలన నిజాలు

అమరావతి : ఓ తండ్రి తన కొడుకును హత్య చేసి పూడ్చి పెట్టిన ఘటన అల్లూరి జిల్లాలో చోటుచేసుకుంది. కొడుకును ప్రేమించే తండ్రి ఎందుకు హత్య చేయాల్సి వచ్చింది? కుటుంబ సభ్యులంతా ఎందుకు ప్రాణభయంతో పరుగులు తీశారు? అసలు కథ ఏంటంటే?అల్లూరి జిల్లాలోని జీకే విధి మండలం ఏనుగుబైలు గ్రామంలో ఓ ఘటన కలకలం రేపుతుంది. ఆ గిరిజన గూడెంలో ఒక్కసారిగా కలవరం మొదలైంది. కన్న తండ్రే కొడుకును కడతేర్చాడు. గొడ్డలితో దాడి చేసి ప్రాణం తీశాడు. హత్య చేశాక అడవిలో మృతదేహాన్ని పూడ్చి పెట్టాడు. వారం క్రితం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అంతగా కొడుకును ప్రేమించే తండ్రి ఎందుకు హత్య చేయాల్సి వచ్చింది? కుటుంబ సభ్యులంతా ఎందుకు ప్రాణభయంతో పరుగులు తీశారు?కన్న తండ్రే కొడుకుని హత్య చేసి పూడ్చిపెట్టిన ఘటన అల్లూరి మన్యంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. జీకే వీధి మండలం దారకొండ పంచాయితీ ఏనుగు బైలు గ్రామానికి చెందిన కొర్ర సన్యాసిరావు (40) మద్యానికి బానిసయ్యాడు. తరచూ కుటుంబ సభ్యులతో గొడవ పడుతూ ఉండేవాడు. ఈ నేపథ్యంలోనే ఈనెల 14వ తేదీ రాత్రి ఫుల్‌గా మద్యం సేవించిన సన్యాసిరావు.. భార్య దాలిమోర్తిని తీవ్రంగా



కొట్టాడు. తరచూ వాడి వేధింపులను భరించలేక ఆమె పుట్టింటికి వెళ్ళిపోయింది. అంతటితో ఆగని సన్యాసిరావు.. తండ్రితో గొడవ పడ్డాడు. అడ్డుకున్న తల్లిని తమ్ముడిని చితకబాదాడు. దీంతో సన్యాసిరావు నుంచి తండ్రి, తల్లి, తమ్ముడు ఇంట్లో నుంచి తప్పించుకొని పారిపోతుండగా సన్యాసిరావు కత్తి పట్టుకొని వెంబడించాడు. సన్యాసిరావు నుంచి ప్రాణాలు కాపాడుకోవడానికి గ్రామ సమీపంలోని కొండ దగ్గర ఉన్న చెట్టు దగ్గర దాక్కొని ఉన్నాడు తండ్రి.. తీవ్ర ఆగ్రహావేశంతో అటుగా కత్తి పట్టుకొని దాడి చేసేందుకు వచ్చిన సన్యాసిరావు రాకను గమనించాడు తండ్రి.. తనను కొడుకు ఎలాగైనా చంపేస్తాడని భావించి.. తప్పించుకునే ప్రయత్నంలో ఎదురు దాడి చేశాడు తండ్రి. అతని వద్ద ఉన్న గొడ్డలితో కొడుకు తలపై బలంగా కొట్టాడు. దీంతో సన్యాసిరావు అక్కడికక్కడే కుప్పకూలి ప్రాణాలు కోల్పోయాడు. మృతి చెందిన కొడుకు మృతదే హాన్ని అక్కడే అటవీ ప్రాంతంలో తండ్రి పూడ్చి పెట్టాడు.

**ఎలా బయటపడిదంటే? :** గొడవ జరిగిన తరువాత నుంచి తన భర్త కనిపించకుండా పోవడంతో.. భార్య ఆందోళన చెందింది. సీలేరు పోలీస్ స్టేషన్లో భార్య దాలి మోర్తి ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై సీలేరు పోలీసులు లోతుగా విచారణ చేపట్టారు. సన్యాసి రావు హత్యకు గురైనట్లు గుర్తించారు. తండ్రి పిత్రోను అదుపులోకి తీసుకొని సన్యాసిరావు మృతదేహాన్ని పూడ్చిపెట్టిన స్థలానికి పోలీసులు, జీకే వీధి డిప్యూటీ తహసిల్దార్ కే సీతారాం , స్థానిక పెద్దలు చేరుకున్నారు. మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిర్వహించారు. మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. నిందితుడని అరెస్టు చేశామని ఎస్సై రవీంద్ర తెలిపారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# Amit Shah congratulates Devendra Fadnavis, Shinde and Ajit Pawar on phone call




Maharashtra Assembly Election Results 2024: Union Home Minister Amit Shah today (November 23) spoke to Maharashtra Chief Minister Eknath Shinde and Deputy Chief Ministers Ajit Pawar and Devendra Fadnavis to congratulate them as the BJP-led Mahayuti alliance is on course to retain power in Maharashtra. The opposition Maha Vikas Aghadi appeared stumbling, with its candidates leading in just 50 seats, a far cry from the boasts – till this morning – by many of its leaders that the combine will trounce the Mahayuti.In the first and the only result declared so far by the Election Commission, BJP's Kalidas Kolambkar from Wadala defeated Shiv Sena (UBT)'s Shraddha Jadhav by24,973 after 16 rounds to become a legislator for the ninth time in a row.As per ECI figures, in the Mahayuti, BJP candidates were leading in 123 seats and won the Wadala seat in Mumbai, Shiv Sena in 55 and NCP in 38 seats. In the MVA, Nationalist Congress Party (Sharadchandra Pawar) candidates were leading in 13 seats, and Congress and Shiv Sena (Uddhav Balasaheb Thackeray) in 19 seats each.Maharashtra Chief Minister Eknath Shinde and his deputies Devendra Fadnavis and Ajit Pawar were leading in their respective assembly constituencies. The counting of votes in the Maharashtra assembly elections began at 8 am Saturday, with all eyes on the outcome of the battle between the ruling BJP-led Mahayuti coalition and the Maha Vikas Aghadi (MVA) alliance.The final turnout in the polls, held on November 20, was 66.05 per cent, up from 61.1 per cent in 2019. In the Mahayuti, the BJP contested 149 seats, Shiv Sena 81, and the Ajit Pawar-led NCP fielded candidates in 59 constituencies.In the MVA combine, the Congress fielded 101 candidates, Shiv Sena (UBT) 95, and NCP (SP) put up 86 candidates. Following is the party position in the outgoing assembly: BJP 105, Shiv Sena 41, NCP 40, Congress 45, Shiv Sena (UBT) 15, NCP (SP) 12, BVA 3, Samajwadi Party 2, AIMIM 2, Prahar Janshakti Party 2, MNS 1, CPM 1, PWP 1, Swabhimani Paksh 1, Rashtriya Samaj Paksh 1, Jan Surajya Shakti 1, Krantikari Shetkari Paksh 1 and Independents 13.

# Adani bribe-linked company in IPR tangle in US, could impact $10 bn American investment plan



Adani bribery charg esIf Adani Green Energy is found to have violated Section 337, the USITC may issue an exclusion order to block the importation of infringing goods into the US. Adani Green Energy, which is at the centre of alleged bribery charges involving funds raised from American investors, is also facing accusations of intellectual property rights (IPR) violations related to the sale of solar cells, modules, and panels in the US, according to a notice issued by the US International Trade Commission (USITC) on October 1. The USITC investigates unfair trade practices.The Commission had received a complaint against two Adani firms: Adani Solar USA Inc., based in Irving, Texas, and India-based Adani Green Energy Ltd., among others, for allegedly violating Section 337 of the US Tariff Act of 1930. This section enables the US to investigate whether imported goods infringe US intellectual property rights and, if so, to prohibit their entry into the country.The order comes at a time when India's exports of solar products to the US are on the rise. This trend coincided with tariffs imposed by the Trump administration in 2018 on Chinese-made solar cells and panels, which created export opportunities for competitors, including India.Official US trade data shows that prior to 2018, the US did not import solar panels from India. However, following the tariffs on Chinese solar products, American imports from India soared, reaching $2.3 billion last year. According to Reuters, in the second quarter of 2024, India accounted for 11 per cent of US panel imports, more than double its share in the previous quarter.This is not the first time Indian solar panels have faced scrutiny in the US. Earlier this year, in August, Indian solar products were blocked. A trade attorney with Wiley Rein LLP told Reuters that the detention of Indian products was due to solar cells for Indian panels exported to the US being sourced from China. The US has expanded the scope of its scrutiny of solar items entering the country.Festive offerIf Adani Green Energy is found to have violated Section 337, the USITC may issue an exclusion order to block the importation of infringing goods into the US. While a limited exclusion order would apply to products named in the case, a general exclusion order could block all infringing products. Notably, the Commission has the authority to refer the matter to the US Department of Justice (DOJ) for criminal investigation if fraud or other illegal activities are suspected.The USITC order stated that the complaint was filed by the China-based photovoltaics company Trina Solar Co., Ltd., and Trina Solar US Manufacturing Module 1, LLC. "The matter is sub judice and is part of broader efforts in the US to scrutinise Adani businesses. However, as far as Section 337 of the US Tariff Act of 1930 is concerned, the US is trying to block solar product imports. Previously, Chinese exports were under scrutiny, and they were blocked. All of this is part of the US effort to promote domestic manufacturing," said a person familiar with the development.As part of a major push towards clean energy production in the US, the Inflation Reduction Act (IRA) was passed in August 2022. This Act directs nearly $400 billion in federal funding towards clean energy, aiming to significantly lower carbon emissions by 2030 and boost American competitiveness in the sector.The latest case could impact Adani Green Energy's aim to expand its US operations as part of the group's $10 billion investment in American energy and infrastructure projects. The company is also central to efforts by India and the US to de-risk the renewable energy supply chain and reduce reliance on Chinese components and technology. In a social media post on 13 November, Gautam Adani, Chairman and Founder of the Adani Group had said: "As the partnership between India and the United States deepens, the Adani Group is committed to leveraging its global expertise and investing $10 billion in US energy security and resilient infrastructure projects, aiming to create up to 15,000 jobs.""The complaint alleges violations of Section 337 of the Tariff Act of 1930 in the importation into the United States, the sale for importation, and the sale within the United States after importation of certain TopCon solar cells, modules, panels, components thereof, and products containing the same. The complaint names the following as respondents: Runergy USA Inc. of Pleasanton, CA; Runergy Alabama Inc. of Huntsville, AL; Jiangsu Runergy New Energy Technology Co., Ltd. of China; Adani Solar USA Inc. of Irving, TX; and Adani Green Energy Ltd. of India," the order stated.On November 21, Adani Green Energy announced that it had decided to pause its proposed $600 million dollar-denominated bond issuance in light of recent bribery charges filed by US federal prosecutors against key Adani Group executives, including Gautam Adani. This followed criminal and civil cases brought by the US Department of Justice (DOJ) and the Securities and Exchange Commission (SEC) respectively against Gautam Adani, Sagar Adani, and Vneet S Jaain for their alleged roles in a $250 million bribery scheme to secure solar energy contracts in India.US laws, particularly the Foreign Corrupt Practices Act (FCPA), prohibit certain individuals and entities from making payments to foreign government officials to obtain or retain business. Essentially, it is unlawful to offer, promise, or pay bribes to government officials in other countries.A query emailed to the Adani Group remained unanswered at the time of publication.In a statement, Adani Green Energy describes itself as India's largest and one of the world's leading renewable energy (RE) companies, with an operational portfolio exceeding 10,000 megawatts (MW). AGEL's operational portfolio comprises 7,393 MW of solar, 1,401 MW of wind, and 2,140 MW of wind-solar hybrid capacity.

# White House Addresses Adani Bribery Case




In an unfolding situation that has caught the eyes of both the United States and India, allegations have been made against Gautam Adani, a well-known industrialist and billionaire, involving a bribery scheme linked to solar power supply contracts in India. The accusations, which have resulted in a legal case filed in the United States, involve Adani and seven others allegedly engaging in corrupt practices to secure contracts valued at Rs 2,029 crore. These contracts were aimed at the supply of solar power, with the added contention that false information was disseminated in the U.S. to raise funds for these contracts.During her daily media briefing, White House Press Secretary Karine Jean-Pierre addressed the controversy surrounding the Adani Group. She stated, "We are aware of the charges against Adani. The Securities and Exchange Commission and the Department of Justice can provide accurate information on these allegations. India-US relations are as strong as ever. We are providing mutual cooperation on many issues. Like other challenges, both countries will overcome this crisis. The bond between the two countries stands on a strong foundation." This response from the U.S. indicates a desire to maintain a strong bilateral relationship with India, despite the legal challenges facing one of its prominent businessmen.The legal accusations extend beyond Gautam Adani, implicating individuals such as Sagar Adani, Vineet S. Jain, and Azure Power CEO Ranjit Gupta as key figures in the alleged bribery scheme. The case, built under the Foreign Corrupt Practices Act (FCPA), also names five others accused of assisting in the corrupt activities. Reports have surfaced stating that arrest warrants were issued in the U.S. for both Gautam Adani and Sagar Adani, highlighting the seriousness of the allegations and the potential repercussions for those involved.Central to the allegations is the claim that bribes were paid to "high-level" officials within the Andhra Pradesh and Odisha state governments. The purpose of these bribes, as alleged, was to secure contracts for the purchase of solar power at inflated prices, thereby ensuring profits estimated at $2 billion over a two-decade span. This scheme not only implicates Adani and his associates in corrupt practices but also suggests a broader impact on the solar power industry and government procurement proce sses in India.In conclusion, the White House's response to the allegations against Gautam Adani and others underscores a commitment to maintaining India-U.S. relations amidst this controversy. With the case involving accusations of bribery and false information to secure profitable solar power contracts, the implications for both the accused individuals and the bilateral relationship between the two nations are significant. As the legal proceedings unfold, the resil ience of India-U.S. ties in navigating such challenges will be closely watched.

# NPP's Mehtab Chandee wins Gambegre assembly seat in resounding victory

Meghalaya CM Conrad Sangma and his wife, NPP candidate Mehtab Chandee, celebrate her decisive victory in the Gambegre Assembly by-election.In a decisive victory for the National People's Party (NPP), Mehtab Chandee, the wife of Meghalaya Chief Minister Conrad K. Sangma, has won the Gambegre Assembly by-election with 12,678 votes. This marks an important milestone for the NPP, as it secures the seat previously held by Congress and solidifies the party's growing influence in the state.Chandee, a medical professional making her electoral debut, defeated several prominent candidates in a fiercely contested race. The closest contenders included Bernard Marak from the Bharatiya Janata Party (BJP), Congress's Jingjang M. Marak, and Sadhiarani M. Sangma of the All India Trinamool Congress (TMC). Despite strong competition, Chandee managed to clinch the victory, signaling a shift in the political landscape of the region.For TMC's Sadhiarani M. Sangma, wife of three-time former Rangsakona MLA Zenith Sangma, this loss marks her third consecutive defeat in Gambegre. She secured 8,084 votes, falling short by 4,594 votes to the NPP candidate. Sangma had contested the seat in both the 2018 and 2023 elections but was unable to secure a win. Similarly, Congress's Jingjang M. Marak, who finished third, garnered 7,695 votes, losing by 4,983 votes to Chandee.BJP's candidate Bernard Marak, who had previously held a significant position as the state's Vice President,

could only secure 710 votes, finishing far behind in the race.Chandee's victory is particularly significant as it marks a key setback for Congress, which had won the seat twice in 2018 and 2023. The win also serves as a major political boost for NPP, consolidating its presence in the region and strengthening the leadership of Conrad K. Sangma, whose party continues to gain momentum in Meghalaya's political scene.The by-election was held on November 13, 2024, after the sitting MLA, Saleng Sangma, vacated the seat following his election to the Lok Sabha from the Tura constituency. With this victory, Mehtab Chandee's win not only represents personal triumph but also highlights the increasing political dominance of the NPP in the state.As the NPP celebrates this win, the results are likely to have broader implications for the upcoming state elections and will contribute to shaping the political dynamics in Meghalaya as the 2024 elections draw closer.

# Hyderabadi Student's Tragic Gun Mishap Shocks America!

In life, some events unfold like a fleeting spark seemingly harmless but with the potential to ignite something far greater. Unfortunately, that spark led to a tragic loss for a Hyderabadi family. On the 13th of this month, 23-year-old Palvai Aryan Reddy, a second-year MS student at Kennesaw State University in Georgia, USA, lost his life in a heart-wrenching incident that left many in shock. Aryan, who had ventured to the US to pursue his higher education, was found dead after an accidental gunshot went off in his room. His friends, who rushed to his aid after hearing the gunshot, found him fatally wounded, the bullet having penetrated his chest.Aryan's father, Sudarshan Reddy, firmly believes that the shooting was an accidental misfire, likely occurring while Aryan was cleaning the weapon. Aryan, the only son of Sudarshan and Geetha, had always been passionate about national service, a value that his father says he strongly held. Despite his interest, Aryan had turned down the option to join the army, instead choosing to pursue his academic dreams abroad. It is a cruel irony that this love for his country ultimately led to his tragic end.In the wake of this heartbreaking incident, Sudarshan Reddy also expressed his dismay at the gun culture that has seeped into American society, a culture that now even allows students to own weapons. Aryan had obtained a license for a hunting gun in August and had even passed an exam for it, a decision that would later have dire consequences. The Reddy family now faces the unimaginable, dealing with a loss that no parent should ever have to endure.While the US offers many opportunities for students, it also comes with its own set of challenges and dangers sometimes far beyond our understanding. As this tragic story unfolds, one can't help but wonder: should students really have access to such lethal tools for sport or hobby? The debate on gun control continues to rage on, but for now, the Reddy family is left with a heartache that will never heal.

# Honda Activa Electric scooter to arrive in India next week: All you need to know

Honda is all set to launch its new electric scooter in India. The new Activa Electric scooter will arrive in the country next week. The company has started teasing the some features of its much -awaited Activa Electric scooter. As per teaser, the electric scooter will feature interchangeable batteries and will be equipped with two battery packs. Here are all the details you need to know about the upcoming Honda Activa Electric scooter. Honda Activa Electric scooter India launch The Activa Electric scooter will arrive in India on November 27, 2024. Honda has recently unveiled a new teaser on its official social media platform, providing additional insights into the upcoming electric scooter. According to the tweet, the EV scooter will feature two battery packs. The teaser also indicated that the scooter will include swappable batteries, potentially utilizing Honda's Mobile Power Pack interchangeable batteries. Notably, HMSI showcased its Benly e electric scooter at the Bharat Mobility Expo 2024,

# Trump Strikes a Chord: Introducing His New Electric Guitar Line!

Donald Trump, known for his diverse business ventures, has recently taken a unique step by entering the world of music with the launch of his own electric guitar business. This new endeavor is part of his efforts to expand his already vast business empire. Interestingly, some of these guitars bear Trump's signature, making them a unique collector's item. Revealed through an announcement on the Truth Social media platform, the details of these guitars were further elaborated on the Trump Guitars website. With 1,300 guitars up for grabs, the collection includes over a thousand regular guitars priced between $1,250 and $1,500. For those desiring a piece of memorabilia signed by Trump himself, a hefty price tag of $10,000 (approximately Rs. 8.45 lakh) is attached, although only 275 of these signed guitars are available.The electric guitars launched by Trump stand out due to their distinctive design elements. Adorned with the American



flag and eagle imprints, these guitars capture the essence of patriotism in their aesthetics. According to the official website, the slogan "Make America Great Again" is elegantly inscribed with pearls on each guitar. Furthermore, the inclusion of the number 45 is a nod to Trump's tenure as the 45th President of the United States, adding a personal touch to every instrument.This is not Trump's first foray into merchandise linked to his political career. Before unveiling his guitar business, Trump had already introduced a range of products featuring his branding. This includes USD 100 silver coins adorned with his likeness, "God Bless the USA Bible" books, new Trump-branded sneakers under the "Sneaker Con" label, and the "Trump Watch Collection" which includes diamond-studded watches. These items were promoted as part of his election campaign rallies, showcasing Trump's knack for merging his entrepreneurial spirit with his political endeavors.In wrapping up, Donald Trump's venture into the electric guitar business marks another chapter in his extensive career as a businessman and politician. With the launch of these specially designed guitars, complete with patriotic motifs and personal insignias, Trump continues to leave a unique mark on various industries. Whether as memorabilia for supporters or as a unique piece for guitar enthusiasts, these instruments embody a blend of musical craftsmanship and political symbolism.

# Sharmila Blames Jagan for "Prabhas" Propaganda




Back in 2019, YS Sharmila filed a police case against the false propaganda on social media, linking her with hero Prabhas. Reacting to the false narrative about Sharmila and Prabhas' relationship that was cooked up on social media, the YS family lady approached the police and sought legal action for defaming her image. A few people were arrested in the case back then.Now, again after all the years, Sharmila has brought up this topic again and she has faulted Jagan Mohan Reddy on this matter. Reacting to Jagan's recent comment that the social media propaganda on Prabhas and Sharmila was operated through an IP address linked to Nandamuri Balakrishna's Building, Sharmila fired at her brother Jagan."I am promising on my kids that I have no connection with Prabhas, I don't even know Prabhas. Now that Jagan is saying Balakrishna's building IP address is linked to the propaganda against me, why didn't he take action against them while he was the CM for five years? On top of that, why did he let his social media group attack me and Vijayamma over the last few years using vicious narratives?"Sharmila pointed out that Jagan must have taken action against concerned groups for spreading propaganda against her if he really loved her as a sister. She claimed that all Jagan did in his tenure as CM was use her and Vijayamma for political gains.Well, it appears that this tug of war which started with property disputes is quickly transpiring into character assassination ploys as things are starting to get murky for YS followers.


# Indian Americans Crush Income Records Yet Again!

In the grand ladder of success, Indian Americans aren't just climbing; they're leaping several rungs at once. With a 2019 average household income of $126,705, they sit comfortably at the summit, far outpacing the U.S. average of $69,823 for White Americans. Their financial ascent isn't just a story of numbers but a testament to relentless hard work and ambition.Trailing behind are other high-earning groups such as Taiwanese, Filipinos, and Indonesians, who rank well but don't quite match the Indian Americans' scale of representation. Even China, with its significant immigrant population, reports an average household income of



$86,281—substantially lower than India's impressive figure. Experts suggest that Indian Americans' 2024 earnings are likely even higher, though the data hasn't officially been crunched yet.What fuels this meteoric rise? The answer lies in India's export of brilliance—young, highly educated professionals carving out niches in technology, healthcare, and finance. With India boasting the world's largest youth population, these individuals enter the U.S. workforce not as spectators but as top-tier players, raising the bar in every industry they touch.As we celebrate these achievements, let's remember: success isn't always measured by the size of your paycheck. Unless, of course, you're an Indian American in the U.S.—then, by all means, go ahead and flaunt those six figures!







# అడవిలో పులి మాదిరిగా భావించుకుంటా.. తెలుగు క్రికెటర్ నితీశ్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి టెస్టు ఫార్మాట్‌లో అరంగేట్రం చేశాడు. పెర్త్ వేదికగా భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా జట్ల మధ్య జరుగుతున్న తొలి టెస్టులో ఆడుతున్నారు. లెజెండ్ విరాట్ కోహ్లి చేతుల మీదుగా టీమిండియా క్యాప్ అందుకున్న అతడు తొలి ఇన్నింగ్స్‌లో చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడాడు. భారత్ జట్టు కేవలం 150 పరుగులకే ఆలౌట్ అవ్వగా... 41 పరుగులతో నితీశ్ కుమార్ రెడ్డి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ సందర్భంగా '7 క్రికెట్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన చేతిపై ఉన్న పచ్చబొట్టుకు సంబంధించిన విశేషాలను వెల్లడించాడు.తన చేతిపై ఉన్న టాటూ 'యోధుడు', 'పులి'ని సూచిస్తుందని నితీశ్ రెడ్డి చెప్పాడు. "పచ్చబొట్టు యోధుడిని, పులిని ప్రతిబింబిస్తుంది. ఆట కేంద్ర స్థానంలో నేను ఆడుతున్న సమయంలో ఈ టాటూను చూసినప్పుడల్లా నన్ను నేను యోధుడిగా భావించు కుంటాను. ఒక పులి అడవిలో తన భూభాగాన్ని ఏర్పరచుకుంటే అందులోకి ఏ ఇతర జంతువుల్ని లేదా దేనినీ లోపలికి రానివ్వదు. పులికి మాదిరిగా నేను కూడా అలాంటి అనుభూతి చెందాల నుకుంటున్నాను. ఆట కేంద్ర స్థానంలో ఉన్నప్పుడు రాజులా ఉండాలి. నేను కూడా అలానే ఉండాలని కోరుకుంటున్నాను" అని నితీశ్ కుమా ర్ రెడ్డి చెప్పాడు.కాగా అరంగేట్ర మ్యాచ్ అయిన పెర్త్ టెస్ట్‌లో నితీశ్ కుమార్ రెడ్డి ఆకట్టుకున్నాడు. టీమిండియా కేవలం 73 పరుగులకే 6 కీలకమైన వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయిన సమయంలో ముఖ్యమైన ఇన్నింగ్స్ ఆడాడు. 41 పరుగులు సాధించి భారత్ 150 పరుగుల మైలురాయిని చేరుకోవ డంలో కీలక పాత్ర పోషించాడు. ఇదిలావుంచితే ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున నితీశ్ కుమార్ రెడ్డి ఆడుతున్న విషయం తెలిసిందే.

# పెర్త్ టెస్టులో ఆల్ టైమ్ రికార్డ్ సాధించిన రిషబ్ పంత్.. డబ్ల్యూటీసీ చరిత్రలో తొలిసారి



ప్రతిష్ఠాత్మక బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా పెర్త్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్ ఆసక్తికరంగా మారుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 150 పరుగులకు, ఆతిథ్య ఆస్ట్రేలియా 104 పరుగులకు ఆలౌట్ అయ్యాయి. తొలి ఇన్నింగ్స్ ముగింపు నాటికి భారత్‌కు స్వల్ప ఆధిక్యం లభించినా ఫలితాన్ని తేల్చే రెండవ ఇన్నింగ్స్‌లో ఎవరు ఆధిపత్యాన్ని సాధిస్తారో చూడాలి.కాగా పెర్త్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో 37 పరుగులు సాధించిన భారత స్టార్ ప్లేయర్ రిషబ్ పంత్ ఒక ఆల్‌టైమ్ రికార్డు సాధించాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో (డబ్ల్యూటీసీ) 2,000 పరుగుల మైలురాయిని అందుకున్న తొలి వికెట్ కీపర్‌గా పంత్ చరిత్ర సృష్టించాడు. డబ్ల్యూటీసీ చరిత్రలో ఈ ఫీట్ సాధించిన ఏకైక క్రికెటర్ పంత్ కావడం విశేషం. ప్రస్తుతం 2,034 పరుగులతో డబ్ల్యూటీసీలో అత్యధిక పరుగులు సాధించిన వికెట్ కీపర్‌గా కొనసాగుతున్నాడు. 1,930 పరుగులతో పాకిస్థాన్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ రెండవ స్థానంలో నిలిచాడు.ఇక డబ్ల్యూటీసీలో అత్యధిక పరుగులు సాధించిన భారతీయ బ్యాటర్ల జాబితాలో రోహిత్ శర్మ (2,685), విరాట్ కోహ్లి (2,432) తర్వాత రిషబ్ పంత్ మూడవ స్థానంలో నిలిచాడు. కాగా పెర్త్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో భారత బ్యాటింగ్ టాపార్డర్ దారుణంగా విఫలమయ్యారు. అయితే పంత్ 37 పరుగులు సాధించి కాస్త ఫర్వాలేదనిపించాడు. భారత్ 150 పరుగుల స్కోరును చేరుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. అరంగేట్ర ప్లేయర్ నితీశ్ కుమార్ రెడ్డి కూడా 41 పరుగులు సాధించడంతో భారత్ గౌరవ ప్రదమైన స్కోరుని అందుకుంది.

# బుజ్జి తల్లి బూస్టింగ్.. ట్రెండింగ్‌లో తండేల్..!



నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా నటిస్తున్న తండేల్ సినిమా నుంచి బుజ్జి తల్లి సాంగ్ రిలీజైంది. చందు మొండేటి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందిస్తున్నారు. కార్తికేయ 2 తర్వాత చందు మొండేటి చేస్తున్న ఈ తండేల్ సినిమాపై భారీ క్రేజ్ ఏర్పడింది. నాగ చైతన్య సాయి పల్లవి ఆల్రెడీ లవ్ స్టోరీతో సూపర్ హిట్ అందుకున్నారు. ఈ సినిమాలో వాళ్లిద్దరి కాంబో మరో బ్లాక్ బస్టర్ సినిమా అవుతుందని అంచనా వేస్తున్నారు.ఐతే సినిమా నుంచి వచ్చిన ఫస్ట్ సాంగ్ ఆ ఎక్స్ పెక్టేషన్స్ ను డబుల్ చేసింది. బుజ్జి తల్లి అంటూ శ్రీమణి లిరిక్స్ కు దేవి హృదయాన్ని మెలిపెట్టే సంగీతం ఇన్ స్టంట్ గా యూత్ ఆడియన్స్ కు ఎక్కేసింది. ఈ సాంగ్ రిలీజైన దగ్గర నుంచి ట్రెండింగ్ లో ఉంటుంది. సినిమా కథ కథనాలే కాదు సాంగ్స్ కూడా భారీ ఇంపాక్ట్ కలిగేలా చేస్తాయి. ఈ క్రమంలో బుజ్జి తల్లి సాంగ్ తండేల్ కి మంచి బూస్టింగ్ అని చెప్పొచ్చు.తండేల్ సినిమా అంతా కూడా శ్రీకాకుళం బ్యాక్ డ్రాప్ లోనే నడుస్తుంది. సినిమా కోసం నాగ చైతన్య తన లుక్ ని మార్చేశాడు. నాగ చైతన్య కెరీర్ లోనే హైయెస్ట్ బడ్జెట్ తో తండేల్ ని తెరకెక్కిస్తున్నారు. సినిమా వస్తున్న అవుట్ పుట్ కూడా మేకర్స్ ని సంతోషపెడుతుందని తెలుస్తుంది. నాగ చైతన్య కెరీర్ బెస్ట్ సినిమాగా ఇది అవ్వడం కోసం తను చాలా కష్టపడుతున్నాడు.సాయి పల్లవి కూడా సినిమాకు మరో హైలెట్ అవుతుందని అంటున్నారు. మరి బుజ్జి తల్లితో మొదలైన తండేల్ మ్యూజికల్ జర్నీ సినిమాకు ఏమేరకు హెల్ప్ చేస్తుంది అన్నది చూడాలి. తప్పకుండా దేవి శ్రీ ప్రసాద్ ఈ సినిమాకు సాంగ్స్, బిజిఎం తోనే నెక్స్ట్ లెవెల్ అనిపించేలా చేస్తాడని చెప్పొచ్చు. బుజ్జి తల్లి సాంగ్ ట్రెండింగ్ లో ఉండటంతో అక్కినేని ఫ్యాన్స్ అంతా కూడా సూపర్ హ్యాపీగా ఉన్నారు. తండేల్ సినిమాను అసలైతే ఈ ఇయర్ డిసెంబర్ ఎండింగ్ కి రిలీజ్ చేయాలని అనుకున్నా నెక్స్ట్ ఇయర్ ఫిబ్రవరికి రిలీజ్ వాయిదా వేశారు. సినిమా విషయంలో దర్శక నిర్మాతలంతా కూడా చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారు. మరి ఈ తండేల్ ఎఫెక్ట్ బాక్సాఫీస్ పై ఏమేరకు ఉంటుందో సినిమా వచ్చాక తెలుస్తుంది.

# చీరకట్టులో కవ్విస్తున్న రుక్మిణి అందం



కన్నడ భామ రుక్మిణి వసంత్ 'సప్తసాగరాలు దాటి' మూవీ సిరీస్ తో మంచి గుర్తింపు అందుకుంది. అందులో సెటిల్డ్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకుంది. ఈ సినిమా తర్వాత కన్నడ నాట రుక్మిణి స్టార్ట్ హీరోయిన్ గా మారిపోయింది. ఇక తెలుగు, తమిళ్ భాషలలో కూడా తెరంగేట్రం చేసింది. తెలుగులోకి ఇప్పటికే 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమాతో రుక్మిణి హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ పెద్దగా ఆకట్టుకోలేదు.కన్నడంలో 'బగీరా' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ మూవీ డిజాస్టర్ అయ్యింది. శివరాజ్ కుమార్ తో 'భారతి రంగల్' మూవీ రీసెంట్ గా రిలీజ్ అయ్యి పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. ఇక తమిళంలో విజయ్ సేతుపతి కి జోడీగా 'ఏస్' అనే సినిమా చేస్తోంది. అలాగే శివ కార్తికేయన్ ఏ ఆర్ మురుగదాస్ కాంబినేషన్ లో తెరకెక్కుతోన్న చిత్రంలో కూడా రుక్మిణి వసంత్ హీరోయిన్ గా చేస్తోంది.తెలుగులో కొన్ని సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నాయని తెలుస్తోంది. ఇలా మెల్లగా ఒక్కో మెట్టు ఎక్కుతూ తన టాలెంట్ తో రుక్మిణి వసంత్ అందరికి చేరువ అవుతోంది. మరీ ఎక్కువగా గ్లామర్ అవుట్ ఫిట్ లతో కనిపించకపోయిన చక్కనైన చీరకట్టులో కూడా రుక్మిణి వసంత్ సమ్మోహనం చేస్తోంది. అందుకే ఆమెకి కుర్రాళ్ళు ఫ్యాన్స్ గా మారిపోతున్నారు. ఈ బ్యూటీని తెలుగులో మంచి సక్సెస్ ఫుల్ మూవీలో చూడాలని ఆమె ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.ఇదిలా ఉంటే రుక్మిణి వసంత్ ఇన్ స్టాగ్రామ్ లో యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా తన అప్డేట్స్ ని షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఆమె చేసిన బగీరా మూవీ ఓటీటీలోకి వచ్చింది. ఇందులో ఆమె లుక్స్ కి సంబందించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చీరకట్టులో చాలా చక్కగా రుక్మిణి ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. మెస్మరైజ్ చేసే అందంతో, మాయ చేసే నవ్వుతో ఇట్టే ఆకట్టుకుంటుంది. ఈ ఫోటోలు ప్రస్తుతం ట్రెండ్ అవుతున్నాయి. పాన్ ఇండియా రేంజ్ లో ఒక్క సక్సెస్ పడితే ఆమె రేంజ్ అమాంతం పెరిగిపోతుందని ఫ్యాన్స్ ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు.

# పవన్ సినిమా రిలీజుల ఆర్డర్ మారుతోందా?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తోన్న 'హరిహర వీరమల్లు'..'ఓజీ' చిత్రాలు ఆన్ సెట్స్ లో ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం పవన్ వీరమల్లు షూటింగ్ లో పాల్గొంటున్నారు. అటు ఓజీ పవన్ లేకుండానే షూటింగ్ జరుగుతోంది. రెండు సినిమాల షూటింగ్ లు దాదాపు క్లైమాక్స్ లోనే ఉన్నాయి. అయితే వీరమల్లు బాగా డిలే అవ్వ డంతో పీకే ఆ సినిమాకి డేట్లు ఇచ్చి ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది ముందుగా పీకే నుంచి రిలీజ్ అయ్యేది ఆ సినిమాగానే బలమైన ప్రచారం సాగుతోంది.ఇప్పటికే మార్చి 25 రిలీజ్ అంటూ తేదీ కూడా ఇచ్చారు. కానీ ఇప్పుడీ సినిమా రిలీజ్ వాయిదా పడుతున్నట్లు సమాచారం. వీరమల్లు కంటే ఓజీనే ముందుగా రిలీజ్ అవుతుందని కొత్త ప్రచారం తెరపైకి వస్తోంది. వీరమల్లు తేదీకి ఓజీ రిలీజ్ అవుతుందని.... ఆ తర్వాతే వీరమల్లు రిలీజ్ అవుతుందని ప్రచారం జరుగుతోంది. మరి ముందు ఓజీ రిలీజ్ అవుతుందా? వీరమల్లు రిలీజ్ అవుతుందా? అన్నది క్లారిటీ ఇవ్వాల్సింది దర్శక-నిర్మాతలు.వాస్తవానికి ముందుగా షూటింగ్ ప్రారంభమైంది హరిహర వీరమల్లు. ఆ తర్వాత అనూహ్యంగా సుజిత్ తో ఓజీ ప్రాజెక్ట్ ప్రకటించడం..వెంటనే మొదలు పెట్టడం...షూటింగ్ ప్రారంభించడం అంతా వేగంగా జరిగిపోయింది. పవన్ చూపించిన వేగం చూసి ముందుగా రిలీజ్ అయ్యేది ఓజీ అని తేలిపోయింది. అందుకు తగ్గట్టు సెప్టెంబర్ లో రిలీజ్ అంటూ ప్రకటన కూడా ఇచ్చారు. కానీ ఆ ఆతర్వాత పరిణామాలు పూర్తిగా మారిపోయాయి.పవన్ ఓజీ పెండింగ్ షూటింగ్ కి డేట్లు ఇవ్వకపోవడంతో? మొత్తం సీన్ మారిపోయింది. ఆ తర్వాత ఏపీలో వర్షాలు.. .రాజకీయం కాక నేపథ్యంలో? అసలు పవన్ ఈ ఏడాది ఏ సినిమా షూటింగ్ కైనా హాజరవుతాడా? అన్న సందేహాలు సైతం వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలోనే ముందుగానే ఓజీనే పూర్తి చేస్తాడు అనుకుంటూ అనూహ్యంగా వీరలమల్లుని లైన్ లోకి తెచ్చారు. విజయవాడలో సెట్లు వేసుకోమని సూచించడంతో? వీరమల్లు టీం పవన్ ఆదేశాల మేరకు అక్కడ సెట్లు వేసి షూటింగ్ పూర్తి చేసే పనిలో పడ్డారు. దీంతో వీరమల్లు మార్చి రిలీజ్ కన్ఫమ్ అనుకున్నారు. కానీ మళ్లీ ఇప్పుడు ముందు వెనుకవుతుందనే వార్త వైరల్ అవుతుంది.

# వాళ్లకు నిత్యా సూపర్ ఆన్సర్..!

సౌత్ లో సహజ నటిగా గుర్తింపు తెచ్చుకున్న నిత్యా మీనన్ తనకు వచ్చిన ఆ పాపులారిటీని సరిగా వాడుకోలేదని చెప్పొచ్చు. దశాబ్ద కాలం క్రితం యూత్ ఆడియన్స్ అంతా ఆమె నాచురల్ యాక్టింగ్ కు ఫిదా అయ్యారు. ఐతే ఆ క్రేజ్ ని క్యాష్ చేసుకోవడంలో నిత్యా మీనన్ విఫలమైంది. అయినా సరే తెలుగు, తమిళ భాషల్లో తన మార్క్ నటనతో ఆకట్టుకుంటూ వస్తుంది అమ్మడు. ఇక రీసెంట్ గా తను నటించిన తిరు సినిమాకు నేషనల్ అవార్డ్ కూడా అందుకున్న నిత్యా మీనన్ గోవాలో జరుగుతున్న %×టట×% ఫిల్మ్ ఫెస్టివల్ లో స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచింది.ఇక ఆ ఈవెంట్ లో తన స్పీచ్ తో అలరించింది నిత్యా మీనన్. కెరీర్ తొలి నాళ్లలో తన పాత్రల ఎంపిక పట్ల కొందరు టార్గెట్ చేశారు. ఐతే నటన అనేది మన ఎమోషన్ కి సంబందించింది దానికి అనుభవం అవసరం లేదు. తల్లి పాత్ర చేయాలంటే తల్లి అవ్వాల్సిన అవసరం లేదు. ఆ ఎమోషన్ ని పండిస్తే సరిపోతుందని అన్నారు నిత్యా మీనన్. మనం చేసే పాత్రలతోనే ప్రేక్షకులకు కనెక్ట్ అవుతామని చెప్పిన నిత్యా మీనన్ ఒకప్పుడు తాను ఎమోషనల్ సీన్స్ చాలా తేలికగా చేశా కానీ ఇప్పుడు అలా చేయలేకపోతున్నానని తనలో ఈ మార్పుకి కారణం ప్రస్తుతం తాను ఆనందంగా ఉండటమే అన్నారు నిత్యా మీనన్.నిజానికి నేషనల్ అవార్డ్ నిత్యా మీనన్ లాంటి టాలెంటెడ్ హీరోయిన్ కి లేట్ గా వచ్చిందని చెప్పాలి. పాత్రకు తగినట్టుగా సహజత్వంతో నిత్యా చూపించే అభినయం సినిమాకు చాలా ప్లస్ అవుతుంది. ఐతే నిత్యా ఈమధ్య ఎందుకో సినిమాలను బాగా తగ్గించేసిని. అది కాక అమ్మడు లుక్ వైజ్ కూడా చాలా మార్పులు వచ్చాయి. ఎలాగు సినిమాలు రావట్లేదని లుక్ మీద దృష్టి పెట్టలేదని అనుకున్నారు.కోలీవుడ్ లో ధనుష్ తో కలిసి చేసిన తిరు సినిమాలో ఆమె నాచురల్ యాక్టింగ్ మరోసారి నిత్యా మీనన్ సత్తా ఏంటన్నది చాటేలా చేసింది. సినిమాలే కాదు వెబ్ సిరీస్ తో కూడా నిత్యా అదరగొట్టేసింది. ఫ్లాట్ ఫాం ఏదైనా తనకు నచ్చిన కథ, పాత్ర వస్తే చేసేందుకు సిద్ధం అనేస్తుంది అమ్మడు. నిత్యా మీనన్ కి మరోసారి సరైన పాత్ర వస్తే మాత్రం అమ్మడి రేంజ్ ఏంటన్నది మరోసారి ప్రూవ్ అయ్యే ఛాన్స్ ఉంటుంది.తను చేసే ఎలాంటి పాత్ర అయినా పూర్తిస్థాయిలో మెప్పిస్తూ తన మార్క్ చాటుతున్న నిత్యా సెలెక్టెడ్ సినిమాలను మాత్రమే చేస్తుంది. అందుకే ఆమె సినిమాలు ఎక్కువగా రావట్లేదని చెప్పొచ్చు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM